ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

శుక్రవారము, నవంబరు 16, 2007

12 వ శా. స. XII స. వాల్యూం -- X సంబరు --2

శక సంవత్సరము - 1929, కార్తీకం - 25

## FRIDAY, THE 16th NOVEMBER, 2007

### 12 L.A. XII S. VOL-- X No. - 2

**25 - Kartik, 1929 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| ఉప సభాపతి | : | డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ గురునాథ రెడ్డి |
| | | శ్రీ బి. వేదవ్యాస్ |
| | | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| | | శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి |
| | | శ్రీ డి.నరేంద్రకుమార్ |
| | | శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| అదనపు కార్యదర్శులు | : | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| | | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎన్. అంజయ్య |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు |
| | | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ.నర్సింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి. సత్యనారాయణ |
| | | శ్రీ కె. సుభాష్ చంద్రబోసు |
| | | శ్రీ కె. తులసీరాం |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రామిరెడ్డి |
| | | శ్రీ టి.రామచందర్ |
| | | శ్రీమతి వి. గిరిజా సుందరి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ ఎన్.కె. బెంజమిన్ |
| | | శ్రీ కె. జగన్నాధరావు |
| | | మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీమతి ఎ.సాయిలక్ష్మి |
| | | శ్రీ ఎం. నాగూరామ్ |
| | | శ్రీమతి పి. సుబ్బమ్మ |
| | | శ్రీమతి ఎస్.ఎ.జ్యోతి |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి టి. సుశీల |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

**( పన్నెండవ శాసనసభ)**

**(పన్నెండవ సమావేశము : ఎనిమిదవ రోజు)**

**శుక్రవారము, నవంబరు 16, 2007**

**సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )**

----------

# విషయ సూచిక

1. సభా కార్యక్రమము(వాయిదా తీర్మానములను గురించి )
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు(అనుబంధము–1)
3. సభా సమక్షములో ఉంచబడిన పత్రము
4. సెలెక్ట్ కకమిటీ నివేదిక సమర్పణ
5. నోడల్ ఏజన్సీ ఏర్పాటుపై చర్చ – మంత్రులు వయియు ముఖ్యమంత్రిగారి జవాబు
6. ప్రకటన
   19వ తేదీ సాయంత్రం చర్చకు తీసుకొను బిల్లులకు సంబంధించిన ఎమెండ్‌మెంట్స్ ఇచ్చు గడువు గురించి
7. నోడల్ ఏజన్సీపై చర్చ(కొనసాగింపు)

-------

## సభా కార్యక్రమం
## (వాయిదా తీర్మానములను గురించి)

MR. SPEAKER: Adjournment Motions have been received. The notice for Adjournment Motion given by Sri Yanamala Ramakrishnudu garu and others regarding failure of the Government in getting minimum support price upto Rs.1000/- per quintal of rice on par with wheat has been disallowed.

The notice for Adjournment Motion given by Dr. G. Vijayarama Rao garu and others regarding alleged lathi charge on scheduled caste and scheduled tribe unions at Indira Park, who were peacefully demanding to allocate powers in implementation of SC and ST Sub Plans of Nodal Agency has been disallowed.

The notice for Adjournment Motion given by Sri Nomula Narasimhaiah garu and others regarding the alleged lathi charge on Girijans, who were demanding to allocate powers to the Nodal Agency has also been disallowed.

The notice for Adjournment Motion given by Sri Chada Venkat Reddy garu and others regarding the alleged lathi charge on scheduled castes and scheduled tribes on 15-11-2007, who were peacefully agitating for accountability of Nodal Agency has also been disallowed.

The notice for Adjournment Motion given by Sri G. Kishan Reddy garu regarding the need to pay salaries regularly to Sweepers, Attendors, who are working on daily wages in various Government Departments for the last many years and filling up of vacant posts in various departments to solve problems faced by the unemployed youth has also been disallowed.

The notice for Adjournment Motion given by Sri Komireddi Ramulu garu regarding the construction of houses to beedi workers under Indiramma and Rajiv Gruha Kalpa in Metpally constituency has also been disallowed.

The last notice for Adjournment Motion given by Sri Gummadi Narasaiah garu regarding the measures to be taken to pay compensation to the left over workers of closed DBR Textiles in Hyderabad has also been disallowed.

(INTERRUPTIONS)

ఈరోజు గిట్టుబాటుధరలపైన రిప్లై ఉంటుంది. యం.ఎస్.పి పై మీరు ఏదైతే అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారో, దాని పైన రిప్లై ఈరోజే ఉంది.

శ్రీ చాడా వెంకట రెడ్డి (ఇందుర్తి): ముఖ్యమంత్రి గారు ప్రకటించి బయటకి వెళ్లిపోయారు.

మిస్టర్‌స్పీకర్: ఈరోజు సమాధానం ఉంది. మీకు ఆవేదన అవసరం లేదు. ఈ రోజు ప్రభుత్వం రిప్లై ఇస్తుంది. దాని పై అడ్జర్న్‌మెంట్ మోషన్ ఎందుకు? ఈరోజు ఎజెండా చూడండి.

(అంతరాయం)

ఈ విధంగా చేస్తే ఎట్లా సమాధానం వస్తుంది? మీరు కూర్చొండి. క్వశ్చన్ అవర్ తరువాత అదే ఉంది.

శ్రీ ఇ. దయాకర్‌రావు (వర్ధన్నపేట): ఏమి జవాబు చెబుతార్ సార్ ఆయన?

మిస్టర్ స్పీకర్: ఏమి జవాబు చెబుతారంటే, వారి జవాబు విన్న తరువాత మీరు అడగండి. నర్సింహయ్య గారు, నిన్న నోడల్ ఏజెన్సీ ఇష్యూ టేకప్ అయ్యింది. If there is anything left over in the agenda then we will complete them today.

(అంతరాయం)

మీరు అడిగింది ఏమిటి ఆరోజు? జస్ట్ మెన్షన్ అని అనౌన్స్‌మెంట్ చేస్తే సరిపోతుందని అన్నారు. ఇవ్వాళ అనౌన్స్‌మెంట్ ముఖ్యమంత్రి గారు చేశారు.

(అంతరాయం)

దయచేసి వినాలి. గవర్నమెంట్ తరపున కన్సర్డ్న్ మినిస్టర్ రిప్రజెంట్ చేస్తుంటారు. The concerned Minister will make the statement and then he will reply to the clarifications sought by the Hon'ble Members. అది ఒక ప్రొసీజర్. Please sit down. మీరు ఈ విధంగా పెద్ద పెద్ద బ్యానర్లు తీసుకురావడం it is not good on your part. Dayakar Rao garu! Please withdraw the banner from the House. ఈ విధంగా చేస్తే I will cut off the television cameras. మొత్తం టెలివిజన్ కట్ చేసే పరిస్థితి కలిగిస్తున్నారు మీరు.

దయాకర్ రావు గారు! అది బాగుండదు. దయచేసి అది క్లోజ్ చెయ్యండి. నోడల్ ఏజెన్సీ పైన నిన్న ముఖ్యమంత్రి గారు అనౌన్స్‌మెంట్ చేస్తారు. దానిపైన మీరందరూ మాట్లాడారు. మినిస్టర్ గారు సమాధానం చెబుతారు. ఎందుకంటే .............

(INTERRUPTIONS)

(At that juncture, the Hon'ble Members belonging to T.R.S., C.P.I (M) and C.P.I. rushed to the Well of the House)

(దళితులపై ప్రభుత్వ పాశవిక చర్యను ఖండించండి - అంటూ శ్రీ ఎం.ఎ.గఫూర్ నినాదాలు చెయ్యసాగారు)

MR. SPEAKER: Owaisi Sab, what has happened yesterday? Chief Minister has given a reply and you have participated.

MR. SPEAKER: I request the Members to kindly go back to their seats. ఇప్పుడు మినిస్టర్ గారి సమాధానం వచ్చిన తరువాత, మీరు ఒకవేళ అసంతృప్తిగా ఉంటే నిరసన తెలపండి. మినిస్టర్ గారి సమాధానమే రాలేదు కదా మీరు లేవనెత్తిన అంశాలపై.

(ఈ సందర్భంగా టి.ఆర్.ఎస్ సభ్యులు పోడియం వద్దకు వెళ్లి న్యాయం అడిగితే లాఠీ ఛార్జ్ చేస్తారా, నిధుల సమీకరణకు నోడల్ ఏజెన్సీకి అధికారాలు ఇవ్వాలి, అంటూ నినాదాలు చెయ్యసాగారు)

మాట్లాడతాము, అల్లరి చేస్తామంటే ఎట్లా? మీరు చెప్పిన విషయాలన్నీ చెప్పారు. మీరు చెప్పిన దానిపై ప్రభుత్వం ఏమి యాక్షన్ తీసుకుంటుంది. దానిని అమలు చేస్తారా అనేది వారి సమాధానం విన్న తరువాత ఇటు రావాలి మీరు.

(రాష్ట్రం పరువు, ఢిల్లీలో తాకట్టు, రైతన్నకు లేదిక ఏ దిక్కు, వరి రైతుకు మద్దతు లేదు అంటూ టి.డి.పి సభ్యులు నినాదాలు చెయ్యసాగారు)

(INTERRUPTIONS)

అందుకే ప్రత్యేకంగా నోడల్ ఏజెన్సీ పై నిర్ణయించిన ప్రకారంగా ముఖ్యమంత్రిగారిని ప్రకటన చెయ్యమని అంటే వారు చేశారు. మీరు చర్చించారు.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, ప్రజాస్వామ్యంలో ఏ అంశం పైన అయినా చర్చ జరిగిన తరువాత కూడా మరలా లేవనెత్తి ఇంకొక చర్చ తీసుకోవచ్చు. దానికి ఆస్కారం ఉంది. కాని, ఇదెక్కడ? ఇదేదో చదవేస్తే ఉన్న మతి పోయినట్లుగా మనం మాట్లాడుకొని శాసనసభలో కొన్ని నిబంధనల మేరకు మనమే పెట్టుకొని పాటిద్దాము. వెల్‌లోకి ఎవరైనా వస్తే ...

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

దయాకర్ రావు గారు, మంచిగా ఉండడం నేర్చుకోండి. ఏమిటది? ఆగదా అసలు ఆ నోరు? ఎవరు మాట్లాడుతున్నా, ఏమి మాట్లాడుతున్నా రన్నింగ్ కామెంట్రీ.

శ్రీ ఇ. దయాకర్‌రావు (వర్ధన్నపేట): ఎవరు మాట్లాడారు? మేము మాట్లాడలేదు, ఛాలెంజ్ చేస్తున్నాము. రోశయ్య గారు, రైతు బ్యానర్ పెట్టుకుంటే మీకు ఇబ్బంది కలుగుతుంది.

శ్రీ కె. రోశయ్య: నువ్వు మాట్లాడలేదా? అధ్యక్షా, ఇది రాను రాను ఎట్లా ఉందంటే, నిన్న మీరు ఆవేదన పడుతూ చెప్పారు. నేను మళ్లీ చెబుతున్నాను. ఇది శాసనసభ అనిపించుకోదు. అసలు బ్యానర్ పట్టుకోవడమేతప్పు. నలుగురు కలిసి ఎంత పొడవు ఉంటే అంత, రేపు ఆ చివరి నుండి ఈ చివరి దాకా వస్తుంది. ఏమిటిది సార్? ఆ బ్యానర్ పట్టుకొచ్చిన వారు ఎవరైతే ఉన్నారో తమరు వాళ్లను నేమ్ చెయ్యండి. ఏమిటిది సార్? సభను సజావుగా నడపడానికి వాళ్లను బయటకి పంపిస్తే తప్ప ఈ సభ నడవదు.

( వరి రైతుకు మద్దతు లేదు, స్వామినాథన్ సిఫార్సులకు జాడ లేదు అంటూ తెలుగుదేశం పార్టీ సభ్యులు నినాదాలు చెయ్యసాగారు )

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: అవునండీ మాట్లాడతారు. నిన్న అది ఇన్‌కంప్లీట్‌గా ఉంది కదా. We will complete it now. నేను చెబుతుంది అదే కదా. ప్రభుత్వం రిప్లై ఉంటుంది. Please go back to your seats.

ఉ.8.40

ఈరోజు దానిని పూర్తి చేద్దాము. We will take it up. మీరు మాట్లాడే సమయంలో చెప్పండి. You can raise the matter.

(INTERRUPTIONS)

నేను చెప్పాను కదా. గవర్నమెంట్ రిప్లై వస్తుంది. I request the Members to kindly go back. Today, the reply will come. నోడల్ ఏజెన్సీ పైన అందరూ మాట్లాడారు. గవర్నమెంట్ రిప్లై రాలేదు. Let the Government reply come then you will be given opportunity. నిన్న మీరు మాట్లాడారు. It was incomplete.

(అంతరాయం)

మీరు మాట్లాడండి. You will be given an opportunity. ఈ అంశం పైన మీరు మాట్లాడండి. గవర్నమెంట్ రిప్లై వచ్చిన తరువాత మాట్లాడండి.

డా.ఎన్. జనార్ధన్‌రెడ్డి (నాగర్‌కర్నూల్) సార్, ఈ ప్రభుత్వాన్నైనా దిగిపొమ్మనండి, లేదా వరికి మద్దతు ధరైనా ఇప్పించమని చెప్పండి.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: హరీష్‌రావు గారు, please go back to your seats. If there is one issue then I can advise you, but there are two or three issues.

(తిరిగి అంతరాయం )

హరీష్‌రావు గారు! మీరు వినండి. సి.పి.ఐ, పి.పి.ఐ (యం), టి.ఆర్.ఎస్ వాళ్లు మాట్లాడారు. నిన్న గవర్నమెంట్ వర్షన్ రాలేదు. ప్రభుత్వం నుండి సమాధానం వచ్చిన తరువాత దాని పైన ....

(తిరిగి అంతరాయం )

ఈ లాఠీ ఛార్జ్ పైన అదే విధంగా మిగతా ఇష్యూస్ పైన you can always seek clarifications but not like this. గవర్నమెంట్ రిప్లై వచ్చిన తరువాత you can always seek clarifications. నిన్న ఎజెండా మిగిలిపోయింది. అది పూర్తి కాలేదు. ఈరోజు అదే ఉంది. Please go back.

గఫూర్ గారు మీరు సీనియర్ మెంబర్. నిన్న ఈ అంశం చర్చకు వచ్చింది. మీరందరూ మాట్లాడారు. గవర్నమెంట్ రిప్లై రాలేదు. గవర్నమెంట్ రిప్లై వచ్చిన తరువాత మీ డిమాండ్స్ ఏమున్నాయో చెప్పండి. గవర్నమెంట్ రిప్లై రాకూడదంటే ఎట్లా? ఆ సబ్జెక్ట్‌కి ఆ అంశానికి న్యాయం జరగదు ఈ విధంగా ఉంటే. I am requesting the Members to go back to their seats. అల్‌రెడీ పదిహేను నిమిషాలు అయ్యింది. దీంట్లో ఏ విధమైన కన్‌ఫ్యూజన్ లేదు. గిట్టుబాటుధర పైన రిప్లై ఈరోజు ఉంది. మీరు లేవనెత్తిన అంశం ఈరోజే ఉంది. క్వశ్చన్ అవర్ తరువాత ఇవే సబ్జెక్ట్స్ ఉన్నాయి.

(Interruptions)

Yes, the House is adjourned for 15 minutes.

(Then the House adjourned at 8.44 a.m., for fifteen minutes)

(THE HOUSE RE-ASSEMBLED AT 9-57AM WITH HON'BLE SPEAKER IN THE CHAIR)

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు (అనుబంధము – 1)

MR. SPEAKER : Except the postponed questions, rest of the questions are deemed to have been answered. SNQs are postponed.

SRI AKBARUDDIN OWAISI: Mr. Speaker, Sir, I am on a Point of Order.

( తెరాస సభ్యులు తమ సీట్ల నుంచి లేచి నిలబడి నోడల్ ఏజన్సీ గురించి చర్చించాలని కోరసాగారు)

( ఎం .ఐ.ఎం . సభ్యులు తమ సీట్ల నుంచి లేచి నిలబడి మైనారిటీల సంక్షేమంపై చర్చించాలని కోరసాగారు)

(నోడల్ ఏజెన్సీలను పటిష్టం చేయడానికి జీవో 117కు తగిన సవరణలు చేయాలి, దళిత గిరిజనుల సంక్షేమ నిధులు అడిగితే లాఠీ ఛార్జి చేస్తారా? అని రాసి ఉన్న ప్లకార్డులను టిఆర్‌యస్ సభ్యులు ప్రదర్శించారు)

MR.SPEAKER: I want to make it clear that I have suggested certain ways and means to tide over the situation. In consultation with the Hon'ble Floor Leaders, we will decide and then take-up the issues being raised by you.

(Interruptions)

After Question Hour, there will be reply by the Government on MSP and on Monday the issue of Minorities Welfare will be taken-up. Party wise timings have already been allotted. Therefore, I request you to kindly cooperate with the Chair.

(Interruptions)

## సభా సమక్షంలో ఉంచబడిన పత్రము

MR.SPEAKER: All the Papers are deemed to have been laid on the Table of the House.

"A copy in each of the Annual Reports of the National Rural Employment Guarantee Scheme - Andhra Pradesh for the years 2005-06 and 2006-07, as required under Section 12(3)(f) of National Rural Employment Guarantee Act, 2005".

## సెలెక్ట్ కమిటీ నివేదిక సమర్పణ

Sri J. RATHNAKAR RAO: (Hon'ble Minister for Endowments and Chairman, Select Committee):Mr. Speaker, Sir,

"I beg to present: the Report of the Select Committee on the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2007"

MR.SPEAKER: Motion moved. The question is:

"That the Report of the Select Committee on the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2007 be presented".

(Pause)

Motion was adopted and the Report was presented.

(Interruptions)

It is already listed in the agenda and the same will be taken-up for discussion on Monday. Please cooperate.

(Interruptions)

I have been assuring you that if you all cooperate with the Chair, we can complete the today's agenda. On Monday, the issue pertaining to the welfare of minorities will be taken-up for discussion and the Government would give its reply.

ఉ.10.00

శ్రీ కె.రోశయ్య : సార్, అక్బరుద్దీన్ ఓవైసీ గారు, మిగిలిన గౌరవ సభ్యులు ఆవేదనతో మాట్లాడిన మాటలు నూటికి నూరు పాళ్లు సభకు అవసరం. మనం అందరము మొదటి రోజు బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో సమావేశమయినపుడు Minorities' Welfare గురించి చర్చించాలని అందరం అంగీకరించాము. కానీ క్రమ క్రమంగా 'బిఎసి' నిర్ణయాలను ప్రక్కకు పోయి వేరే వేరే విషయాలు వస్తున్నాయి. సభ క్రమం తప్పుతోంది. ఏ విషయం చర్చించడానికైనా మేము సన్నద్ధంగా ఉన్నామని అక్బరుద్దీన్ ఓవైసీ గారికి గానీ, గౌరవ సభ్యులకు గానీ ప్రభుత్వం తరుపున నేను స్పష్టంగా చెబుతున్నాను. సార్, సభ మా ఇష్టప్రకారంగా సభ జరుగుతున్నదా? మీరు చెప్పండి. సభలో ఎవరి ఆలోచనలు వారు చెబుతుంటే మీరు కూడా సభ సజావుగా జరగడానికి ప్రయత్నించారు. మైనార్టీ లకి సంబంధించిన విషయం చాలా ప్రాధాన్యత గల అంశం.

(Interruptions)

MR.SPEAKER : We will take it up on Monday. Now Minister for B.C.Welfare. Owaisi Saheb, we will take it up on Monday.

(Interruptions)

Please cooperate with the Chair.

# నోడల్ ఏజన్సీ ఏర్పాటుపై చర్చ,గౌరవ మంత్రులు మరియు గౌరవ ముఖ్యమంత్రి గారి జవాబు

శ్రీ పి.సుభాష్ చంద్రబోస్ : అధ్యక్షా, గత కొద్ది రోజుల నుండి వివిధ రాజకీయ పక్షాలు, పాలక పక్ష గౌరవ సభ్యులతో సహా సభ వెలుపల అనేక దళిత సంఘాలు ప్రణాళిక నిధుల్లో ప్లానింగ్ కమీషన్ ఆదేశాల మేరకు దళితులకు 16.2 శాతం, షెడ్యూల్డ్ ట్రైబ్స్ కి 6.2 శాతం నిధులను కేటాయిస్తూ వారి నిధులను కేటాయింపులతో పాటు ఖర్చులను కూడా పర్యవేక్షించ వలసిందిగా దానికి ఒక నోడల్ ఏజెన్సీని ఏర్పాటు చేయవలసిందిగా కోరుతూ సభలో చాలా సేపు చర్చజరిగింది. మన గౌరవ ముఖ్యమంత్రి గారు మన రాష్ట్రంలో దళితుల సంక్షేమానికి, వారి అభివృద్ధికి అనుసరిస్తున్న విధానాలు, ఎంచుకున్న మార్గాలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ మరింత పకడ్బందీగా దళితుల అభివృద్ధికి కేటాయించిన నిధులు మరియు ఖర్చుల పర్యవేక్షణకు ఒక నోడల్ ఏజెన్సీ అవసరమని గుర్తించారు. గౌరవసభ్యులు మహారాష్ట్రలో చాలా చక్కగా జరుగుతున్న విధానాన్ని పరిశీలించి మన రాష్ట్రంలో కూడా అటువంటి విధానాన్ని ఏర్పాటు చేయాలని చెప్పారు. అప్పుడు ఒక కమిటీని మహారాష్ట్ర కు పంపించి అక్కడ జరుగుతున్న విధానాలను పరిశీలించడం ఒక 'జిఓ' ను విడుదల చేయడం జరిగింది. ఈ నోడల్ ఏజెన్సీ గురించి గౌరవ ప్రతి పక్ష నాయకులు, మరియు ఇతర గౌరవ సభ్యులు అనేక సూచనలు, సలహాలు ఇచ్చారు.

ఉ.10.10

అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులు, ఇతర పక్షాల నాయకులు ఈ నోడల్ ఏజన్సీ ఏర్పాటు విషయంలో అనేక సలహాలు ఇచ్చారు. అదేవిధంగా కొన్ని అసందర్భ విమర్శలు కూడా చేసారు. వాటి గురించి నేను మాట్లాడడంలేదు. నోడల్ ఏజన్సీ విషయంలో మహారాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జి.వోకి, మన ప్రభుత్వం ఇచ్చిన జి.వోకి ఉన్న వ్యత్యాసాన్ని ఒక్కసారి సమీక్షించవలసిన, పరిశీలించాల్సిన అవసరం వుంది. చాలా మంది మహారాష్ట్ర తరహాలోనే మన రాష్ట్రంలో కూడా నోడల్ ఏజన్సీలను ఏర్పాటు చేయాలని, ప్లకార్డ్స్ పట్టుకొని ప్రదర్శనలు చేసారు. కాని మహారాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన దానికంటే భిన్నంగా, దాని కంటే కొన్ని అధికారాలను అదనముగా ఇస్తూ. గౌరవ ముఖ్యమంత్రిగారు విడుదల చేసిన జి.వోను గౌరవ సభ్యులను పరిశీలించమని కోరుతున్నాను. మహా రాష్ట్రలో ఫండ్స్ అన్నీ కూడా నోడల్ ఏజన్సీ దగ్గర పూల్ అప్ చేసి, నోడల్ ఏజన్సీ ద్వారా ఖర్చులు పర్యవేక్షిస్తూ, వారి ద్వారానే ప్రణాళికా నిధులు యస్.సి, యస్.టిలకు అమలయ్యే విధంగా మహారాష్ట్రలో జరుగుతుంది. అదేవిధంగా ఇక్కడ కూడా అమలు జరగాలని కోరుతున్నారు. కాని మహారాష్ట్రలో the responsibility for finalisation of the special component plan rests with the Social Welfare Department. అంతే తప్ప అటు ఫండ్స్ పూల్ అప్ చేసే విధానం ఏమాత్రం లేదని గౌరవ సభ్యులందరూ గ్రహించాలని కోరుతున్నాను. అంతేగాక, మన ప్రభుత్వం జారీ చేసిన జి.వో చాలా పకడ్బందీగా వుంది. మరిన్ని మెరుగైన ఫలితాలు ఇవ్వడంలో ఈ జి.వో ఉపక్రమిస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదు. ఈ జి.వోలో వున్న అత్యంత ప్రధానమైన విషయం ఏమిటంటే The nodal agencies will have to prepare the reappropriation of the amounts being claimed by the Universities. ఏ శాఖ

అయితే దళితులకు కేటాయించిన నిధులను యస్.సి, యస్.టి లకు ప్రాపర్‌గా ఖర్చు పెట్టాడంలేదో. దానిని తిరిగి రీ-అప్రోప్రియేట్ చేసుకునే అధికారం ఈ నోడల్ ఏజన్సీలకు కల్పించింది. ఈ సౌకర్యం మహారాష్ట్ర ప్రభుత్వం కూడా కల్పించలేదు. ఇటువంటి ప్రాధాన్యత కలిగిని జి.వోను దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా జారీ చేయలేదు. అందుచేత, ఈ జి.వో దళితుల అభివృద్ధికి చక్కగా ఉపయోగపడుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు. ఇది ఒక నూతన ప్రక్రియ. నూతన విధానాన్ని అమలు జరపడానికి కొంత సమయం అధికారలకు ఇవ్వాలనేది దయచేసి ప్రతిపక్ష నాయకులు ఆలోచించావలసిన అవసరం వుంది. ఈ జి.వో దళితులకు ఉపయోగపడుతుందా లేదా? ఈ జి.వో ఒకవేళ దళితుల యొక్క అభివృద్ధికి ఆటంకపడుతుందా? లేదా ఇదివరకటిలాగా ఉంటుందా? అంతకంటే మెరుగైన ఫలితాలను ఇస్తుందా, లేదా అనేది పరిశీలించడానికి ప్రభుత్వానికి కొంత సమయం పడుతుందని మనవి చేస్తున్నాను. ఈ జి.వో ఇంతకుముందు ఏ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయలేదు, అమలు చేయలేదు. మొట్టమొదటిసారిగా భారత దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం దళితుల సంక్షేమాన్ని ఆలోచించి ఇటువంటి ఉన్నతమైన జి.వో ను విడుదల చేసినప్పుడు ప్రభుత్వానికి కొంత సమయం ఇచ్చినట్లయితే దాంట్లో వున్న లోటుపాట్లు తెలుస్తాయి. ఈ జి.వో ఏ మాత్రం కూడా దళితుల యొక్క అభివృద్ధికి ఉపయోగపడడం లేదు. ఎవరైనా ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినట్లయితే, మరోకసారి చ ర్చించి అందులో అవసరమైన మార్పులు చేయడానికి మేము వెనుకాడమని తెలియజేస్తున్నాము. అవకాశం ఎప్పుడూ ఉంటుంది. ఏ విధమైన అనుమానం లేదు. ఒక క్రొత్త ప్రక్రియ మనము మొదలు పెట్టినప్పుడు, దాంట్లో వున్న మెరుగైన ఫలితాలు వస్తాయా లేదా. లేక చెడు ఫలితాలు వస్తాయా లేదా, లేదా యదావిధిగా కొనసాగుతుందా అనేది ఒకసారి పూర్తిగా పరిశీలించవలసిన అవసరం వుంది. దళితుల యొక్క సంక్షేమం విషయంలో, అందరి కంటే కూడా ఈ ప్రభుత్వం ఎక్కువగానే చేస్తుంది. ఏమాత్రం కూడా తక్కువ చేయలేదని మనం గ్రహించాలి. ఇప్పటికే జిల్లాలలో అయితే జిల్లాకలెక్టర్ల అధ్వర్యంలోను. రాష్ట్రం అంతటిలో చీఫ్ సెక్రటరీ గారి అధ్వర్యములోను ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఇంకా తప్పులున్నాయనే కారణమును బట్టి , ప్రతి రెండు నెలలకు ఒకసారి సమీక్షా సమావేశం ఈ నోడల్ ఏజన్సీ జి.ఒ పై జరుగుతుంది. ప్రతి రెండు నెలలకు ఒకసారి ట్రైబల్ వెల్ఫేర్ మినిష్టర్ గారి అధ్యక్షతన ఒక కమిటీ, మరియు సాంఘిక సంక్షేమ శాఖ మినష్టర్ నైన నా అధ్యక్షతన ఒక కమిటీ ఏర్పాటు చేసి సమీక్షిస్తున్నాం. ఇంకా ఎక్కడైనా నిధులు ప్రాపర్‌గా ఖర్చు చేయనట్లయితే, అటువంటి నిధులను రీ-అప్రోప్రియేట్ చేసే అధికారాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడిన ఎపెక్స్ బాడీకి ఇవ్వబడింది. గనుక తప్పకుండా ఎప్పటికప్పుడు నిధులను విడుదల చేయడం, ఖర్చు పెట్టడం జరుగుతుంది. నిధులు మురిగిపోతాయనే ఆలోచన ఏమాత్రం రానివ్వకండని గౌరవ సభ్యులను ఈ సందర్భంగా కోరుతున్నాను. ఇక్కడ చాలా ముఖ్యమైన అంశం వాళ్లు చెపుతున్నారు నిధులు ల్యాప్స్ అవుతాయని. మనం ప్రతి రెండునెలలకు ఒకసారి నిధులు ఏ విధంగా ఖర్చు పెడుతున్నారని సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నప్పుడు. ల్యాప్స్ అనే ప్రశ్నే తలెత్తదు. అందుచేత అటువంటి అనుమానాలు పెట్టుకోవద్దని కోరుతున్నాను. మేము ఎప్పుడు రెండు తలుపులు తెరిచే వుంచుతాం. ఎక్కడైనా, ఎప్పుడైన పొరపాటున నిధులు ఖర్చు పెట్టడం లేదని ప్రభుత్వం దృష్టికి ఎవరైనా తీసుకు వచ్చినా. మరొకసారి చ ర్చించి, అవసరమైన మార్పులు చేయడానికి వెనుకాడమనే విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అంతేకాకుండా, రెండు రోజుల క్రితం ముఖ్యమంత్రిగారు ఒక సమావేశం ఏర్పాటు చేశారు. దళితులందరికీ యస్.సి కార్పోరేషన్‌లో దాదాపు రు.316 కోట్లు గత మార్చినాటికి, వచ్చే మార్చినాటికి అది రు.400 కోట్లు అవుతుంది. ఈ విధంగా వున్న వడ్డీలన్నీ కాకుండా, కేవలం యస్.సి కార్పోరేషన్‌లో రుణాలు తీసుకున్న వాళ్లందరికీ కూడా వడ్డీని మాఫీచేయడంతోబాటు. వచ్చే సంవత్సరం నుంచి వారికి మార్జిన్ మనీ కూడా సబ్సిడీగా ఇవ్వాలనే నిర్ణయం తీసుకున్నారు. ఈ విధంగా ఇంతకుముందు ఏ ప్రభుత్వం కూడా

చేయలేదు. ఈ ప్రభుత్వానికి దళితుల పై ఒక ప్రత్యేకమైన శ్రద్ధ వున్నది కాబట్టి. దళితుల అభివృద్ధికి ఒక ప్రత్యేకమైన కార్యక్రమం తీసుకున్నాం. ఇంతకు ముందు కూడా శాసన సభలో ఒక విషయం చెప్పాను. దళితులు ఎప్పుడు మాపార్టీ వెంట వున్నారు. వారికి ఎప్పుడు కూడా అన్యాయం చేసేది లేదు. కచ్చితంగా నూటికి నూరు శాతం దళితుల అభివృద్ధికి కృషి చేస్తాం. ఇప్పుడూ కృషి చేస్తున్నాం. గత సంవత్సరం కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయనప్పుడు. దళిత శాసన సభ్యులు వచ్చి గౌరవ ముఖ్యమంత్రిగారిని అడిగినప్పుడు వెంటనే స్కాలర్‌షిప్‌ల కోసం దాదాపు వంద కోట్ల రూపాయలు అదనంగా మంజూరు చేశారు. అంతేకాదు దళిత విద్యార్థుల కోసం హాస్టల్ నిర్మాణాలు చేపడుతున్నాం. తెలుగుదేశం పార్టీ హయాంలో 2001-02, 2002-03, 2003-04 సంవత్సరాలలో యస్.సి ల అభివృద్ధికి వాళ్లు కేటాయించింది, రు.1,997 కోట్లు . కేవలం ఈ ఒక్క సంవత్సరానికే మేము రు.1,719 కోట్లు కేటాయించాం అంటే this is almost euqal to three years allocations from the year 2001 to 2004 అని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. ఈ ప్రభుత్వానికి ఒక కమిట్‌మెంట్ వుంది. కచ్చితంగా షెడ్యూల్డు కులాలకు ఏ కార్యక్రమం చేయడానికైనా వెనుకాడమని తెలియజేస్తున్నాను. నోడల్ ఏజన్సీ అనేది నూతన ప్రక్రియ. దేశంలో మొట్టమొదటిసారిగా బడ్జెట్ రీ-అప్రోప్రియేట్ చేసే అధికారం నోడల్ ఏజన్సీకి ఇచ్చి . దీని యొక్క పనితీరును ప్రభుత్వం గమనించడానికి కొంత సమయం పడుతుంది. కాలమే అన్ని సమస్యలకు పరిష్కార మార్గం చూపెడుతుంది. ఇది ఎంతవరకు పనిచేస్తుందో ఆలోచించాలి. ఏ ప్రభుత్వం చేయని పని ఈ ప్రభుత్వం చేస్తోంది. గనుక నిధులు ల్యాప్స్ అయ్యే సమస్యే లేదు. నోడల్ ఏజన్సీల యొక్క ప్రాధాన్యత ఏమిటంటే దళితులకు నిధులు కేటాయింపుగాని. నిధులు ఖర్చు పెట్టడం గాని ల్యాప్స్ అనే సమస్య ఉత్పన్నం కాకాండా చూడడం. ప్రతి రెండు నెలలకు పర్యవేక్షణ చేసే అధికారం వుంది కాబట్టి. రీ-అప్రోప్రియేట్ చేసే అధికారం ముఖ్యమంత్రిగారు నోడల్ ఏజన్సీకి ఇచ్చారు కాబట్టి. కచ్చితంగా మంచి రిజల్ట్స్ తీసుకువస్తాయి కాబట్టి. దీని విషయంలో అనుమానం పెట్టుకోవద్దు. మాకు కొంచెం సమయం ఇవ్వండి. మా యొక్క పని తీరును గమనించండిఅని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ డి.యస్.రెడ్యానాయక్ : గిరిజనుల ఉప ప్రణాళిక లేదా దళిత ఉప ప్రణాళిక, ఇది 1975-76 సంవత్సరంలో ఈ యొక్క వ్యూహాన్ని అమలు చేయాలనే ఆలోచన అప్పుడు ఉన్నటువంటి ప్రభుత్వం తీసుకురావడం జరిగింది.

ఉ. 10.20

అప్పటి నుండి కనుక మనం ఒకసారి చూస్తే, గత 30 ఏళ్ల నుండి గతంలో ఉన్న ప్రభుత్వం కేవలం వ్యూహాల్ని రచించడం మాత్రమే జరిగింది తప్ప వాస్తవంగా వివిధ శాఖల్లో ప్లాన్ బడ్జెట్ కింద ఎస్సీ, ఎస్టీ జనాభా నిష్పత్తి ప్రకారం ఖర్చు పెట్టవలసినంత ఖర్చు పెట్టలేదు. అది వాస్తవమని ఒప్పుకోవాలి. ఈరోజు నేను గౌ.ప్రతిపక్ష నాయకులు చంద్రబాబునాయుడుగారిని అడుగుతున్నాను.......

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

ఈ రాష్ట్రంలో ఎక్కువ కాలంపాటు వరుసగా ముఖ్యమంత్రిగా వారు ఉన్నారు. నేను వారిని అడుగుతున్నాను. వారి హయాంలో .....

(అంతరాయం)

ఎందుకు అంటున్నాను అంటే, ఈ ప్రభుత్వానికి గత ప్రభుత్వానికి ఉన్న తేడా చెప్పడానికి చెపుతున్నాను....

(అంతరాయం)

అధ్యక్షా, 1999లో వారు అధికారంలో ఉన్నప్పుడు ప్రతి మూడు నెలలకు ఒకసారి గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగారి అధ్యక్షతన పనిచేసే త్రైపాక్షిక కమిటీ గిరిజన ఉప ప్రణాళిక కింద ఏ విధంగా నిధులు ఖర్చు అవుతున్నాయి, వివిధ శాఖల వారీగా ఎస్సీ, ఎస్టీ జనాభా నిష్పత్తి ప్రకారం ఖర్చు అవుతున్నాయా లేదా అని ఒక్కసారి కూడా సమీక్ష చేసిన పాపాన పోలేదు. జి.ఓ. మాత్రం ఇష్యూ చేశారు తప్ప, ఎప్పుడు కూడా సమావేశం జరిపి, ఆ నిధులు ఖర్చు అయ్యే విధంగా చూసిన పాపాన పోలేదు. ఈ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు గత అయిదు సంవత్సరాల్లో ఈ త్రైపాక్షిక కమిటీ ఒకే ఒకసారి సమావేశం జరుపుకోవడమయింది.

(తెలుగుదేశం పార్టీ నుండి అంతరాయం)

రాష్ట్రంలో ఆరు శాతం గిరిజనులుంటే, గత ప్రభుత్వ హయాంలో గత అయిదు సంవత్సరాల్లో కేవలం 2.45 శాతం ఏవరేజ్‌గా మాత్రమే ఖర్చు చేయడం జరిగింది. ఆ రోజున ఎప్పుడూ కూడా ఒక్కసారి కూడా సమీక్ష జరిపి ఈ గిరిజన ఉప ప్రణాళికకు కేటాయించిన నిధులు ఖర్చు చేయలేదు. పద్దు నంబరు 796లో ఈ డబ్బు జమ చేయాలని కాని, 789 పద్దులో ఎస్‌సిపిలో జమ చేయాలనే ఆలోచన కాని ఎప్పుడూ గత ప్రభుత్వ హయాంలో రాలేదు. ఆ రోజున ఏ మాత్రం *త్రశుద్ధి లేకుండా ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన* డబ్బు ఖర్చు పెట్టాలనే ఆలోచన లేకుండా పని చేసిన వాళ్లు, ఈ రోజు ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ఈ ప్రభుత్వం గిరిజనులకు, దళితులకు ఏ మాత్రం ఖర్చు చేయడం లేదని చెప్పి అనడం చాలా సత్యదూరం. నేను గిరిజన సంక్షేమ శాఖ మంత్రిని అయిన తర్వాత గత మూడేళ్లల్లో జరిగినటువంటి విషయాన్ని ఒకసారి ఈ సభద్వారా, మీ ద్వారా రాష్ట్ర ప్రజలకు తెలియచేస్తాను.

1999 నుండి 2004 వరకు గిరిజన ఉప ప్రణాళిక కింద కేవలం 2.45 శాతం ఖర్చు జరిగితే, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, నేను గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగా రాష్ట్ర స్థాయి త్రైపాక్షిక కమిటీని గత సంవత్సరం నుండి మూడుసార్లు సమావేశాన్ని ఏర్పాటు చేసి, వివిధ శాఖల్లో గిరిజనులకు ఏదయితే ఉప ప్రణాళికలో కేటాయించారో ఆ డబ్బు అంతా ఖర్చు చేయడం జరిగింది. 2004-05లో ఆరు శాతం ఖర్చు పెట్టవలసిన చోట 7.48 శాతం మేము గిరిజన ఉప ప్రణాళిక కింద ఖర్చు పెట్టడం జరిగిందని నేను మీ ద్వారా గౌ.సభ్యులకు తెలియచేస్తున్నాను. 2001 జనాభా లెక్కల ప్రకారం గిరిజన జనాభా 6 నుండి 6.5 శాతం పెరిగితే, ఆ మేరకు వివిధ శాఖలు గిరిజన ఉప ప్రణాళిక కింద నిధులు ఖర్చు పెట్టడమే కాకుండా, బ్యాక్‌లాగ్ వేకన్సీల భర్తీ ప్రక్రియను అమల్లోకి తీసుకుని రావడానికి 2005 సం.లో జి.ఓ. ఇష్యూ చేసి, ఆ మేరకు గిరిజన ఉప ప్రణాళిక కింద నిధులు ఖర్చు చేయడానికి మేము ప్రయత్నం చేస్తున్నాము. 2005-06లో 5.85 శాతం నిధులు ఖర్చు పెట్టాము. 2006-07లో 7.89 శాతం గిరిజన ఉప ప్రణాళిక కింద నిధులు ఖర్చు పెట్టడం జరిగిందని నేను మీ ద్వారా గౌ.సభ్యులకు తెలియచేస్తున్నాను. ఉదాహరణకు, 2006-07 లో రూ.20 వేల కోట్లు ప్లాన్ బడ్జెట్ అయితే, సుమారు రూ.18 వేల కోట్లు ప్రణాళిక కింద ఖర్చు పెట్టడం జరిగింది. అందులో రూ. 1411 కోట్లు గిరిజన ఉప ప్రణాళిక కింద ఖర్చు పెట్టడం జరిగిందని మీ ద్వారా గౌ.సభ్యులకు తెలియచేస్తున్నాను.....

(అధికార పక్షం నుండి హర్షాతిరేకం, తెలుగుదేశం పార్టీ నుండి అంతరాయం)

ఇంకా కావాలంటే, గౌ.సభ్యులకు వివిధ శాఖలు ప్లాన్ బడ్జెట్ కింద ఏ మేరకు ఖర్చు పెడుతున్నాయో, ఆ వివరాలు కూడా వారికి ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాను. ఈ సంవత్సరం ప్లాన్ బడ్జెట్ రూ. 30,500 కోట్లు అయితే, మేము వివిధ శాఖల్లో టి.ఎస్.పి. కింద రూ. 2454 కోట్లు అంటే 8.05 శాతం నిధుల్ని ప్రత్యేకంగా గిరిజన ఉప ప్రణాళిక కింద ఖర్చు పెట్టడానికి ప్రయత్నించడం జరిగిందని తెలియచేస్తున్నాను. ఇక్కడ ఏదో ఉపన్యాసాలిచ్చి, ఏది చెప్పితే దాన్ని ప్రజలు నమ్ముతారని అనుకోకండి.......

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

ఈ విధంగా గత మూడేళ్లల్లో ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, గిరిజన ఉప ప్రణాళిక కింద 6.6 శాతమే కాదు, అంతే కంటే ఎక్కువుగా ఖర్చు పెట్టడానికి ప్రయత్నం చేయాలని గౌ.ముఖ్యమంత్రిగారు సమీక్ష చేస్తున్నప్పుడు అధికారులకు ఆదేశాలిస్తున్నారు. వాళ్ల జనాభా నిష్పత్తి ప్రకారం ఖర్చు పెట్టడమే కాదు, అంత కంటే ఎక్కువుగా ఖర్చు చేసినపుడే మనం వాళ్లకు న్యాయం చేసిన వాళ్లమవుతామని గౌ.ముఖ్యమంత్రిగారు పదే పదే అధికారులకు ఆదేశాలివ్వడం జరుగుతోంది. అందుకే ఈ 2007-08 సం.లో 8.05 శాతం గిరిజన ఉప ప్రణాళిక కింద ఖర్చు పెట్టాలనే ఉద్దేశ్యంతో రూ. 2454 కోట్ల, 82 లక్షల 76 వేలను టి.ఎస్.పి. క్రింద ప్రత్యేకించి ఖర్చు పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నామని నేను మనవి చేస్తున్నాను. అంతే కాదు, ఈ డబ్బు సక్రమంగా ఖర్చు కావాలి, వాళ్ల జనాభా నిష్పత్తి మేరకు ఖర్చు పెట్టాలి, వాళ్లను ఆర్థికంగా, సాంఘికంగా అభివృద్ధిలోకి తీసుకుని రావాలి, వాళ్లకు విద్యాబుద్దులు నేర్పి, వాళ్లలో అక్షరాస్యత పెంచాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర స్థాయిలో మినిస్టర్ అధ్యక్షతన గల త్రైపాక్షిక కమిటీ ఒక్కటే కాదు, జిల్లా, మున్సిపల్, మండల స్థాయిల్లో కూడా అటువంటి కమిటీలు ఏర్పాటు చేయాలనే ఉద్దేశ్యంతో డా.రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలోని ఈ ప్రభుత్వం జి.ఓ. ఎం.ఎస్. నంబరు 45 ను 27-06-2007న జారీ చేయడమయింది. దీని ప్రకారం, వివిధ జిల్లాల్లో కలెక్టరు అధ్యక్షతన జిల్లా స్థాయిలో వివిధ శాఖల అధిపతులు కమిటీలో సభ్యులుగా ఉంటారు. ప్రతి శాఖలో టి.ఎస్.పి. కింద జనాభా నిష్పత్తి కంటే ఎక్కువుగా ఖర్చు చేయాలని చెప్పేసి ప్రతి జిల్లా కలెక్టరు జిల్లా స్థాయిలో కమిటీ ఏర్పాటు చేసి, ప్రతి మూడు నెలలకు ఒకసారి సమావేశం ఏర్పాటు చేసి నిధుల్ని ఎప్పటికప్పుడు సమీక్షచేసి, అవి ఖర్చు అయ్యాయా లేదా చూడాలని ఆదేశాలిచ్చాము. ఇప్పటికే 8 జిల్లాల్లో జిల్లా కలెక్టర్లు ఇటువంటి సమీక్షా సమావేశాలు జరిపి, ఆ నిధులు ఖర్చు అయ్యే విధంగా ప్రయత్నం చేశారు. మిగతా జిల్లాల్లో కూడా ఈ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది. అదే విధంగా మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోనూ, మున్సిపాల్టీల్లోనూ సంబంధిత జిల్లా కలెక్టర్ల అధ్యక్షతన, అక్కడ ఉన్నటువంటి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారు. ఈ జి.ఓ. ద్వారా ఆయా మున్సిపాల్టీల్లో, కార్పొరేషన్లో టి.ఎస్.పి. నిధులు ఖర్చు అయ్యే విధంగా చూసేందుకు కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది.

ఉ.10.30

అదే విధంగా మండల స్థాయిలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షుల అధ్యక్షతన అక్కడ వున్న ఎండిఒ, ఎంఆర్ఒ లను ఆ కమిటీలలో సభ్యులుగా చేసి ట్రైబల్ సబ్ ప్లాన్‌ను ఖచ్చితంగా వారికి కేటాయించబడిన దామాషా కంటే కూడా ఎక్కువగా అమలు చేయాలని చెప్పి జి.ఒ. 45 ను విడుదల చేసి అమలు చేయడం జరిగింది. ఈ విధంగా మేము కార్యక్రమాలు చేస్తూ వుంటే, మా ట్రైబల్ సభ్యులు కాని, శాసన సభ్యులు కాని, దళిత కాంగ్రెస్ శాసన సభ్యులు కాని గౌరవ ముఖ్యమంత్రి గారిని పోయిన బడ్జెట్ సమావేశాలలో కలిసి మహారాష్ట్రలో వున్న పద్ధతిలో మన రాష్ట్రంలో కూడా ఒక నోడల్ ఏజన్సీని ఏర్పాటు చేస్తే గిరిజనులకు, దళితులకు

ఇంకా న్యాయం జరుగుతుంది, మీరు వచ్చినప్పటి నుంచి ఎక్కువ నిధులు ఖర్చు అవుతున్నప్పటికీ ఇంకా ఎక్కువ అభివృద్ధి జరుగుతుందని చెప్పడం జరిగింది.

ఈ విధంగా గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి ఎప్పుడైతే వచ్చిందో, మిగతా ప్రతిపక్ష పార్టీల వారు అందరూ కూడా అడగడం జరిగింది. అందుకే జి.ఓ. 117, 5-11-07 ను నోడల్ ఏజన్సీని ఏర్పాటు చేస్తూ గౌరవ ముఖ్యమంత్రి గారు గౌరవ సభ్యులు అసెంబ్లీలో అడగక ముందే, ఎట్లాగూ మనం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలనే ఉద్దేశ్యంతో విడుదల చేయడం జరిగింది. అంతకు ముందే ఒక అపెక్స్ కమిటీని వేయడం జరిగింది. గౌరవ సభ్యులందరూ నోడల్ ఏజన్సీని అడుగుతున్నారు కాని, నా వ్యక్తిగత అభిప్రాయం, అపెక్స్ కమిటీయే మంచిది. అది హై పవర్ కమిటీ. దానికి ముఖ్యమంత్రి గారు అధ్యక్షులుగా వుంటారు. అంతకంటే పెద్ద వారు ఎవరుంటారు అధ్యక్షా ? అందులో సోషల్ వెల్ఫేర్ మినిస్టర్ గారు, ట్రైబల్ వెల్ఫేర్ మినిస్టర్ గారు, మిగతా సెక్రటరీలు, చీఫ్ సెక్రటరీ గారు, ఫైనాన్స్ సెక్రటరీ గారు సభ్యులుగా వుంటారు.

ముఖ్యమంత్రి గారు అధ్యక్షులుగా వున్న కమిటీయే మంచిది. వారు ఏ మాట చెప్పినా అది అమలు కావడానికి అవకాశం వుంటుంది కాబట్టి గౌరవ ముఖ్యమంత్రి గారి అధ్యక్షతన ఒక అపెక్స్ కమిటీని వేయడం జరిగింది. అయినా, అది అవసరం లేదు, నోడల్ ఏజన్సీ కావాలంటే 5-11-07 నాడు నోడల్ ఏజన్సీని వేయడం జరిగింది. ఇది ఒక చారిత్రాత్మకమైన, విప్లవాత్మకమైన జి.ఓ. రు.3,450 కోట్లు అంటే, దళితులకు కాని, గిరిజనులకు కాని, సుమారు రు.7000 కోట్లు ఖర్చయ్యే విధంగా నోడల్ ఏజన్సీని ఏర్పాటు చేయడం జరిగింది. ఇటువంటి విప్లవాత్మకమైన జిఓ ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ, ఏ ప్రభుత్వమూ, వరుసగా 9 సంవత్సరాలు అధికారంలో వున్న వారు కూడా ఇవ్వలేదు.

అటువంటి నోడల్ ఏజన్సీని ఏర్పాటు చేయడం జరిగింది. ట్రైబల్ సబ్ ప్లాన్ కు ట్రైబల్ వెల్ఫేర్ మినిస్టర్, స్పెషల్ కంపోనెంట్ ప్లాన్‌కు సోషల్ వెల్ఫేర్ మినిస్టర్ గారు అధ్యక్షులుగా వుంటారు. అందులో ఇంకా పంచాయతీరాజ్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, రూరల్ డవలప్‌మెంట్ ప్రిన్సిపాల్ సెక్రటరీ గారు, మారు మూల ప్రాంతాల అభివృద్ధి శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ గారు, హౌజింగ్ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ గారు, ట్రైబల్ వెల్ఫేర్ సెక్రటరీ, సోషల్ వెల్ఫేర్ సెక్రటరీ, గురుకులాల సెక్రటరీ గారు, వీరందరూ వుంటారు. ఈ విధంగా అందరితో ఈ నిధులు సక్రమంగా ఖర్చు కావడానికి ఎప్పటికప్పుడు సమీక్ష జరిగే విధంగా, తద్వారా గిరిజనులు, దళితులు డవలప్ అయ్యే విధంగా ట్రైబల్ సబ్ ప్లాన్, సెపల్ కంపోనెంట్ ప్లాన్ నిధులు ఖర్చు కావడానికి ఒక బ్రహ్మాండమైన జిఓ ఇచ్చి నోడల్ ఏజన్సీని గౌరవ ప్రతిపక్ష సభ్యులు కోరిన మేరకు ఇవ్వడం జరిగింది.

ఇంత ఉదారమైన ముఖ్యమంత్రి గారిని గతంలో నేను ఎప్పుడూ చూడలేదు. గతంలో మేము ప్రతిపక్షంలో వున్నపుడు చాలాసార్లు అప్పటి ప్రభుత్వాన్ని అడిగాము. మేము చాలా సార్లు పోడియం వద్దకు కూడా వచ్చాము. కాని ఉపయోగం లేకుండా పోయేది. ఇదేదో విమర్శల కోసం చేయడం లేదు, వాస్తవం. అధ్యక్షా, తమరూ నేనూ గత 3 టెరమ్స్ నుంచి ఇక్కడ సభ్యులుగా వున్నాము. చంద్రబాబు నాయుడు గారు ఒక నిర్ణయం తీసేసుకుని ఇక్కడకు స్టేట్‌మెంట్ రూపంలో రావడం, 2 గంటలు చర్చ జరగడం, వారు చెప్పేది చెప్పుకుని వెళ్లిపోవడం జరిగేది. మనం ఎన్నిసార్లు చూడలేదు ?

అటువంటిది గౌరవ ముఖ్యమంత్రి గారు మనది బలహీన వర్గాల సంక్షేమం కోరే ప్రభుత్వం, మనం వారి మద్దతుతో ఈ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాము, ఈ రాష్ట్రంలో మహిళల మద్దతుతో అధికారంలోకి వచ్చాము అనే విషయాలన్నీ దృష్టిలో వుంచుకుని, వారు అడిగినా, అడగకపోయినా, డిమాండ్ చేసినా, చేయకపోయినా, మనకు ఆ బాధ్యత వుంది, మనం ఎటు తిరిగి ఖర్చు చేస్తున్నాము కాబట్టి నోడల్ ఏజన్సీని వేయడంలో తప్పు లేదని వారు చెప్పడం జరిగింది. మేము బయటకు వెళ్లినపుడు ప్రతిపక్ష పార్టీల సభ్యులు కూడా మమ్మల్ని అప్రీషియేట్ చేస్తున్నారు. మీరు చేయలేని పనిని మేము ఈ జిఒ ద్వారా చేస్తున్నాము. ఇంకా కొంత మంది గౌరవ సభ్యులు అడుగుతున్నారు, మీరు ఫైనాన్స్ సెక్రటరీ లేకుండా నోడల్ ఏజన్సీని వేస్తే ఉపయోగం లేదని చెప్పడం జరిగింది. దానికి కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు అంగీకరించి దానికి కూడా అమెండ్‌మెంట్ చేస్తూ జిఒను ఇష్యూ చేయడం జరిగింది.

ఈ విధంగా నోడల్ ఏజన్సీని ఏర్పాటు చేయడం వల్ల ట్రైబల్ సబ్ ప్లాన్‌కు సంబంధించిన నిధులు 796 పద్దు క్రింద జమ అవుతాయి. స్పెషల్ కంపోనెంట్ ప్లాన్ కు సంబంధించిన నిధులు 789 పద్దు క్రింద జమ చేయాలి. ఆ విధంగా జమ చేసిన దానిని గురించి ఎప్పటికప్పుడు సమీక్ష చేసి, ఆ విధంగా మూడు సార్లు సమీక్ష చేసిన తరువాత ఆ సమీక్షలలో ఏదైనా ఒక శాఖ జనాభా నిష్పత్తిలో తమ శాఖకు కేటాయించబడిన నిధులను ఖర్చు చేయనట్లుగా బయట పడినట్లయితే, అటువంటి నిధులను ఆ శాఖ నుంచి తిరిగి తీసుకుని ఏ శాఖలో అవసరముంటే – ఎడ్యుకేషన్‌లో అవసరముంటే ఎడ్యుకేషన్‌లోనూ, బిల్డింగులకు అవసరముంటే బిల్డింగులకు, హాస్టల్స్‌కు అవసరముంటే హాస్టల్స్‌కు తీసుకుని ఖర్చు చేసుకునే విధంగా ఆ జిఒ లో నోడల్ ఏజన్సీలకు అధికారాలను ఇవ్వడం జరిగింది.

ఎటువంటి భేషజాలూ లేకుండా ఆ నిధులను తిరిగి తీసుకుని ఖర్చు చేసుకునే విధంగా నోడల్ ఏజన్సీలకు అధికారాలను ఇవ్వడం జరిగింది. అందులో ఒక హెచ్చరిక కూడా వుంది. మనం కనుక మనకు కేటాయించబడిన నిధులను ఖర్చు చేయకపోతే, ఈ డబ్బును తిరిగి తీసుకుని వేరే శాఖలకు ఖర్చు పెట్టుకుంటారు, ఆ విధంగా జరిగితే మనకు నామోషీ అని సంబంధిత శాఖ అధికారులు భావించి ఆ డబ్బును ఖర్చు చేయడానికే ఆలోచిస్తారు, తద్వారా అభివద్ధి జరుగుతుంది. ఆ విధంగా ప్రభుత్వం చర్యలను తీసుకోవడం జరిగింది. ఒకవేళ మా ప్రభుత్వానికి అటువంటి చిత్తశుద్ధి వుండి వుండనట్లయితే ఆ క్లాజును పెట్టే వారమే కాదు. రీ అప్రాప్రియేషన్‌కు అవకాశం, అధికారం, ఇవ్వనే ఇవ్వము.

మా ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంది కాబట్టి, మా ప్రభుత్వానికి ఎస్‌సి, ఎస్‌టి ల పట్ల కమిట్‌మెంట్ వుంది కాబట్టి, వారి మద్దతుతో మనం అధికారంలోకి వచ్చాము కాబట్టి, తిరిగి వారి మద్దతు మనకు అవసరం వుంది కాబట్టి ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో సుమారు రు.7000 కోట్లు ఖర్చు చేయడానికి, ఇక ముందు అవసరమైతే ప్లాన్ బడ్జెట్‌ను బట్టి ఇంకా ఖర్చు చేసే విధంగా గౌరవ ముఖ్యమంత్రి గారు నిర్ణయం తీసుకుని జిఒ ఇష్యూ చేస్తే ఇంకా ఇందులో ఏదో వుందని రాద్ధాంతం చేస్తున్నారు. నోడల్ ఏజన్సీని ఏర్పాటు చేసిన క్రెడిట్ అంతా గవర్నమెంటుకే పోతోంది, మనం గట్టిగా అడిగినట్లుగా వుండాలనే ఆలోచనో ఏమో కాని, వారు ఎందుకు రాద్ధాంతం చేస్తున్నారో తెలియదు.

ముఖ్యమంత్రి గారు క్లియర్‌గా అనౌన్స్ చేసారు, మీరు అడిగిన విధంగా స్పెషల్ చీఫ్ సెక్రటరీ, ఫైనాన్స్‌ను కూడా ఇందులో చేర్చడం జరిగిందని. అయినా కూడా ప్రతిపక్ష సోదరులు ఎందుకో ఆందోళన

చెందుతున్నారు. ఇంత విప్లవాత్మకమైన జిఒ మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత గత 50 సంవత్సరాల కాలంలో ఎప్పుడూ రాలేదు. ఇంత బ్రహ్మాండమైన జిఒ గత ప్రభుత్వ హయాంలో ఎప్పుడూ రాకపోగా, వారి 9 సంవత్సరాల పరిపాలనలో ఏజన్సీ ప్రాంతంలో ఎప్పుడూ ఒక డిగ్రీ కాలేజ్‌ను కూడా వారు ఏర్పాటు చేయలేదు.

మా ప్రభుత్వానికి కమిట్‌మెంట్ వుంది కాబట్టే ఈ సంవత్సరం ఏజన్సీ ప్రాంతంలో 15 డిగ్రీ కాలేజీలను ప్రారంభించడం జరిగింది. గిరిజన విద్యార్థులు డ్రాప్ అవుట్ అవుతున్నారు, ఆసక్తి కలిగిన విద్యార్థులకు డిగ్రీ చదువుకునే అవకాశం ఏర్పడుతుందనే ఉద్దేశ్యంతో 15 డిగ్రీ కళాశాలలను ఏజన్సీ ప్రాంతాలలో ఏర్పాటు చేయడం జరిగింది. అదే విధంగా ఆ డిగ్రీ కాలేజీల భవనాలకు కావలసిన డబ్బు కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఇవే కాకుండా గిరిజన బాలికలలో డ్రాప్ అవుట్స్‌ను తగ్గించేందుకు గాను 6 బాలికల రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలను ప్రారంభించడం జరిగింది.
ఉ.10.40

వాటికి కావాల్సిన భవనాలు ఇవ్వడం జరిగింది. ఇంత బ్రహ్మాండముగా చేశాము. గత ప్రభుత్వ హయాంలో అదిలాబాద్‌లో మలేరియా, డేంగు, డయేరియా తదితర రోగాలతో రెండు వేలమంది చనిపోయారు. వీటి విషయం ఎప్పుడైనా ఆలోచించారా? గతంలో, 161 పిహెచ్‌సిలు మాత్రమే ఏజన్సీ ఏరియాల్లో ఉంటే ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, దాదాపు 83 ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలను మంజూరు చేసి ప్రారంభించాము. ఏజన్సీ ఏరియాలోని పి.హెచ్.సి.లో ప్యారా మెడికల్ సిబ్బంది, డాక్టర్ పోస్టులు ఖాళీగా ఉంటే జిల్లా కలక్టర్స్‌కే పవర్స్ ఇచ్చి, వారిని నియమించుకొనే విధంగా ఆదేశాలు జారీ చేశాము. డాక్టర్ పోస్టులకు అభ్యర్థులు లభించక పోవడం వల్ల వాటిని బర్తీ చేయలేకపోతున్నాము. అనేక పర్యాయాలు డాక్టర్ పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చాము. డాక్టర్స్ లభ్యంకాకపోవడం వల్ల ఖాళీగా ఉన్నాయి. రాష్ట్రంలో వివిధ ఖాళీలను కూడా భర్తీ చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తోంది. 244 పి.హెచ్.సి. లకు అంబులెన్స్‌లను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి ఏజన్సీలో, ఐ.టి..డి.ఏ ప్రాంతంలో డ్రగ్ స్టోర్స్ సెంటర్స్‌ని ఏర్పాటు చేయడం జరిగింది. కావాలంటే దయాకరరావు గారు, నాతో వచ్చి మీరు చూడవచ్చు. ప్రతిపక్షం వారు హాస్టల్స్ సరిగా లేవని అంటున్నారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారి నాయకత్వంలో ఎస్.సి. ఎస్.టి. మరియు బి.సి.పిల్లలకు, మైనారిటీ పిల్లలకు లాభమయేట్లు నిర్ణయం తీసుకోవడం జరిగింది. మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలో సుమారు పది లక్షల మంది పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్స్ పొందే విద్యార్థులకు స్కాలర్ షిప్స్ పెంచి ఆ మేరకు ఇస్తున్నాము. మెడికల్, ఇంజనీరింగ్ కోర్సులు చదివేవారు, అలాగే గ్రూప్ వన్ క్యాటగిరి క్రింద వచ్చే విద్యార్థులకి గత ప్రభుత్వంలో మెస్ ఛార్జీలు రూ.525లు ఇచ్చే వారు. దాన్ని మేము రూ.740కి పెంచి ఇవ్వడం జరిగింది. గ్రూప్ 2 క్యాటగిరిలో, వారి ప్రభుత్వ హయాంలో రూ.400 ఇస్తే, దాన్ని రూ.525కి పెంచి ఇస్తున్నాము. మీకు వాస్తవాలు తెలుసు. ఇక్కడేదో మభ్య పెట్టడానికి చేస్తున్నారు. హాస్టల్స్‌లో ఏమీ వసతులు లేవని వారు అన్నారు. నేను సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అయిన తరువాత, ఖమ్మం వెళ్లాను. అక్కడ అమ్మాయిలకు లంగాలు ఇచ్చారు పైన స్కర్టో ఏదో ఇవ్వలేదు. ఇంకో హాస్టల్‌కి వెళితే ప్యాంట్స్ ఇచ్చారు. కానీ షర్ట్స్ ఇవ్వలేదు. వారి హయాంలో ఒక జత ఇస్తే మరో జత ఇవ్వలేదు. ఈ రోజు నేను ఛాలెంజ్ చేసి చెపుతున్నాను. ఏప్రియల్ లోపు ఎస్.సి. ఎస్.టి. మరియు బి.సి. పిల్లలకు కావాల్సిన క్లాత్‌ని ఇచ్చాము. ఈ రోజు ఆగస్ట్ లోపు ప్రతి స్టూడెంట్‌కి రెండు జతల బట్టలు అక్కడే కుట్టించి ఇచ్చే విధంగా కార్యక్రమాలు చేశాము. ఆ విధంగా సప్లై చేయడం జరిగిందని తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు హాస్టల్స్‌కి వెళ్లి విద్యార్థులను అడగండి చెపుతారు. మెస్ ఛార్జీలు గత ప్రభుత్వంలో పెంచలేదు. మేము అధికారంలోకి వచ్చిన తరువాత 5శాతం మెస్

ఛార్జీలను అదనంగా పెంచామని తెలియజేస్తున్నాను. గిరిజన సంక్షేమంలో స్టిచ్చింగ్ ఛార్జీలు వారి హయాంలో రూ.20 ఉంటే, నేడు రూ.40లు ఇస్తున్నాము. ఇదేకాదు బెడ్డింగ్ మెటీరియల్ అది రెండు సంవత్సరాలకు ఒకసారి ఇవ్వాలి. గత ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయం ప్రకారం అసలు ఇవ్వనేలేదు. ఇప్పుడు మేము ఇస్తున్నాము. ఇవే కాదు గ్లాసులు, ప్లేట్లు ట్రంకు పెట్టెలు ఇచ్చాము. వారి ప్రభుత్వం అధికారం కోల్పోయినప్పుడు గిరిజన సంక్షేమంలో 144 హాస్టల్ బిల్డింగ్స్ సొంత భవనాల లేవు. ప్రైవేటు వాటిలో ఉండేవి. ఈ 144 భవనాలకు కావాల్సిన నిధులు మంజూరు చేశాము. పనులు వివిధ దశల్లో ఉన్నాయి. ప్రతి రెసిడెన్షియల్ స్కూల్‌కి బిల్డింగ్ మంజూరు చేయడం జరిగింది. ఈ రోజు రాష్ట్రంలో గిరిజన సంక్షేమం ద్వారా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ గురించి రూ.290 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. పనులు వివిధ దశల్లో ఉన్నాయి. ఇవన్నీ పూర్తైతే, డ్రింకింగ్ వాటర్‌కానీ, టాయిలెట్స్ కానీ, ఎలక్ట్రిఫికేషన్, కాంపౌండ్‌వాల్స్ ఇవన్నీ ఎక్కడ అవసరం ఉంటే అక్కడ ఏ ఒక్క సమస్య ఉన్నా పరిష్కరిస్తున్నాము. మంచినీటి నిమిత్తం ట్రైబల్ వెల్ఫేర్‌లో రూ.1200 కోట్లు కేటాయించడం జరిగింది. ప్రతి ఆశ్రమ పాఠశాలలో ఒక బోర్ వేయాలి, ఒక బావి త్రవ్వాలి, ఒక ఓవర్‌హెడ్ ట్యాంకు, ఒక బోరు మోటర్ తగిలించాలి. ఫ్లషింగ్ ఉంటే గానీ టాయిలెట్స్ ఫంక్షన్ కావన్న ఉద్ధేశ్యంతో మేము పనిచేస్తున్నాము. పిల్లల కూర్చొని చదవుకోడానికి వీలుగా డెస్క్‌ల నిమిత్తం 8 కోట్ల రూపాయలతో ఫర్నిచర్ కూడా రెసిడెన్షియల్ స్కూల్స్‌లో తీసుకొనే విధంగా చేస్తున్నాము. దేవేందర్ గౌడ్‌గారు 13 సంవత్సరాలు మంత్రిగా ఉన్నారు. శ్రీహరి గారు మా జిల్లా వారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్నారు. ఎప్పుడైనా హాస్టల్ వెళ్లి చూశారా, ఈ రోజు మా ప్రభుత్వం రాగానే వెళ్లి పడుకున్నారు.

మిస్టర్ స్పీకర్ : పూర్తి చేయండి.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ : ఎస్.సి. ఎస్.టి.లు పేదలు. 60 సంవత్సరాల ముసలి వాడు ఉంటాడు. వాడు ప్రొద్దున లేచినప్పటి నుండి ఈ పూట భోజనమెట్లా అనే ఆలోచనతో పనిచేస్తూ ఉంటాడు. పూట గడవడం కోసం వీరి తపన ఉంటుంది.

మిస్టర్ స్పీకర్ : మంత్రి గారు, దయచేసి ముగించండి.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ : వీరికి గాను రాజశేఖరరెడ్డి గారి ప్రభుత్వం నెలకు రెండు వందల రూపాయల చొప్పున స్కాలర్‌షిప్ ఒకటవ తేదీన ఇచ్చేట్లు చేసింది.

(అంతరాయం)

నాగం జనార్ధనరెడ్డి గారు ఆ విధంగా డిస్టర్బ్ చేయవద్దు. ఈ సంవత్సరం 2007-08లో ఎంత బడ్జెట్ పెన్షన్స్ నిమిత్తం కేటాయించామంటే, తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఇరిగేషన్ సాగునీటి శాఖకు ఎంత ప్లాన్‌లో పెట్టారో అంత సొమ్ము మేము పెన్షన్ నిమిత్తం పెట్టాము. ఇది మా కమిట్‌మెంట్‌కి నిదర్శనమని తెలియజేస్తున్నాను. తెలుగుదేశం ప్రభుత్వం దిగిపోయే రోజుకు అందరూ గుడిసెల్లోనే ఉండేవారు. అటువంటి పేదలకు పక్కా ఇళ్లు ప్రతిఒక్కరికి, పార్టీ వారైనా కట్టించి ఇవ్వాలన్న సంకల్పంతో ఇందిరమ్మ ఆదర్శ కార్యక్రమాన్ని చేపట్టి రా.50 లక్షల ఇళ్లు మంజూరు చేసి కట్టించి ఇచ్చిన ఘనత వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారిదే..

ఉ **10.50**

అధ్యక్షా, పెన్షన్లు , ఇందిరమ్మ గృహాలు తీసుకున్నవారిలో ట్రైబల్స్ కూడా వున్నారు. అందువల్ల ఆ వివరాలు కూడా చెప్పాల్సివస్తున్నది.

మిస్టర్ స్పీకర్ః మినిస్టర్ గారూ, ట్రైబల్ సబ్ ప్లాన్ క్రింద ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు, ట్రైబల్ వెల్ఫేర్ పైన మీరు చెప్పారు. నౌ వుయ్ విల్ లీవిట్ దేర్.........

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్ః అధ్యక్షా, ఇప్పటికి 50 లక్షల ఇళ్లు మంజూరు చేస్తే అందులో ట్రైబల్ సబ్‌ప్లాన్ ద్వారా ఎనిమిది శాతం మేరకు అంటే నాలుగు లక్షల పక్కా ఇళ్లు మంజూరు చేయడం జరిగింది.

(అధికారపక్షం వైపు నుంచి హర్షధ్వనాలు)

రాజశేఖర రెడ్డిగారి నాయకత్వంలోని ఈ ప్రభుత్వ హయాములో దళిత, గిరిజనులకు సంబంధించిన నిధులను ఖర్చుపెడుతూ వుంటే ఏదో విమర్శించాలని విమర్శిస్తున్నారు. నేను ఒకటే మనవి చేస్తున్నాను. వారి ప్రభుత్వ హయాములో ప్లాన్‌బడ్జెట్ పెంచడానికి కూడా ప్రయత్నం చేయలేదు. డాక్టర్ రాజశేఖర రెడ్డిగారి హయాములోని ఈ ప్రభుత్వం దేశంలోనే అత్యధికంగా ప్లాన్ బడ్జెట్ అందిస్తున్నది. ఆ ఘనత డాక్టర్ రాజశేఖర రెడ్డి గారి నాయక్వంలోని ప్రభుత్వానిదే అని మనవి చేస్తున్నాను. అందుకోసం ఏడువేల కోట్ల రూపాయలు ట్రైబల్ సబ్ ప్లాన్ ద్వారా ఖర్చు పెడుతున్నాము. అందులో ఎలాంటి అనుమానం వుండాల్సిన అవసరం లేదు. ఇంత వ్లివాత్మకమైన, చరిత్రాత్మకమైన నిర్ణయం మరెవరూ తీసుకోలేదనితెలియజేస్తున్నాను. ఏదో విమర్శించాలని తప్ప మరొకటి కాదు. నోడల్ ఏజెన్సీల నిర్ణయం తీసుకోవడంద్వారా ఇంతటి చరిత్రాత్మకమైన, విప్లవాత్మకమైన చర్య తీసుకున్న డాక్టర్‌రాజశేఖర రెడ్డి గారి పేరు ఈ రాష్ట్ర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడుతుంది. గౌరవ ప్రతిపక్షసభ్యులు అనవసరంగా దీనిని రాద్ధాంతం చేసి సభా సమయాన్ని వృథా చేస్తున్నారు.

(తెలుగుదేశం పక్ష సభ్యుల నుంచి అంతరాయం )

ఈ విషయంలో గౌరవ ప్రతిపక్ష సభ్యులు సహకరించాలని కోరుతున్నాను. గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగా చిత్తశుద్ధితో నేను ట్రైబల్ సబ్ ప్లాన్‌క్రింద కేటాయించిన నిధులనుతప్పనిసరిగా ఖర్చు చేయకుండా వుంటానా? ఎస్సీ, ఎస్టీ సంక్షేమానికి సంబంధించిన కార్యక్రమాలపై చర్చ జరుగుతున్నప్పుడు సంబంధిత మంత్రిగా దానిపై సమాధానం చెప్పకుండా అడ్డుపడుతున్నారు. ఇది న్యాయం కాదు.

(తెలుగుదేశం, తెలంగాణా రాష్ట్ర సమితి, సిపిఎం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం )

ఇంకొక చిన్న విషయం చెబుతున్నాను. గతంలో తెలుగుదేశం అధికారంలో వున్నప్పుడు బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ స్కీంను చంద్ర బాబు నాయుడు గారు అధికారం నుంచి దిగడానికిరెండు సంవత్సరాల ముందు తీసేశారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాజశేఖర రెడ్డి గారికి చెప్పి ఒప్పించి ఆ స్కీంను మళ్లీ ప్రారంభించడం జరిగింది. ఆ స్కీం క్రిం ద6600 మంది ఎస్టీ విద్యార్థులు వివిధ జిల్లాలలోని మంచి మంచి స్కూళ్లలో చదువుకునే అవకాశం కల్పించడం జరిగింది. అలాగే గత ప్రభుత్వ హయాములో బేగంపేటలోని హైదరాబాదు పబ్లిక్‌స్కూలు మరియు రామంతపూర్‌లోనిహైదరాబాదు పబ్లిక్ స్కూలలోనూ గిరిజన విద్యార్థులకు సంబంధించిన అడ్మిషన్లను నిలుపుదల చేయడం జరిగింది.

(తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

కావాలంటే మీరే అధికారులను అడిగి తెలుసుకోండి.

మిస్టర్ స్పీకర్ః మినిస్టర్ గారూ మీరు త్వరగా పూర్తి చేయండి.

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్ః గత ప్రభుత్వ హయాములో పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్పులను ఎన్నడూ ఇన్ టైంలో ఇచ్చిన పాపాన పోలేదు. గత రెండేళ్ల కాలంలో మార్చి నెల లోపల రెన్యూవల్స్ కాని, కొత్తవి కాని ఇచ్చిన ఘనత డాక్టర్ రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వానికే దక్కుతుందని మనవి చేస్తున్నాను.

డా.ఎన్.జనార్ధన రెడ్డిః సార్, మీరేమి చెప్పారు? లోపల జరిగిందేమిటి? ఇక్కడ జరుగుతున్నదేమిటి?

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్ః అధ్యక్షా, రాష్ట్రంలోని ప్రత్యేక ఏజెన్సీ ప్రాంతాలు, మారుమూల ప్రాంతాలలో ఇంకా రోడ్లు, త్రాగునీరు విద్యుత్ లేని ప్రాంతాలను దృష్టిలో పెట్టుకొని ప్రత్యేకంగా ఏజన్సీ మరియు మారు మూల ప్రాంతాల అభివృద్ధి కొసం ఒక శాఖను ఏర్పాటు చేసిన ఘనత ఈ దేశంలో డాక్టర్ రాజశేఖర రెడ్డి గారికే దక్కుతుందని మనదవి చేస్తున్నాను. ఆ శాఖ క్రింద ఇప్పటికే 18 జిల్లాలలోని 332 మండలాలలో గల 5632 గ్రామాలలో అభిధ్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. ఇందులో 70 శాతం ట్రైబల్ హేంలెట్స్ వున్నాయి. వచ్చే మూడేళ్లలో పక్కా రోడ్లు, త్రాగునీరు విద్యుత్ సౌకర్యాలు కల్పించడం జరుగుతుంది. ఇందు కోసం రు. 900 కోట్లు మంజూరు చేసి పనులు చేయిస్తున్న ఘనత డాక్టర్ రాజశేఖర రెడ్డి గారిదేనని మనవి చేస్తున్నాను.

(అంతరాయం )

ఎస్సీ, ఎస్టీల సంక్షేమంపై మాట్లాడుతున్న ప్రతిపక్షాల వారికి చిత్తశుద్ధి లేదు. మా ప్రభుత్వం వారి కోసం ఇన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నా ఉదయం నుంచి సాయంత్రం వరకు విమర్శించడమే పనిగా పెట్టుకున్న ప్రతిపక్షాల వారు కన్‌స్ట్రక్టివ్ డిస్కషన్ చేద్దామన్న ఆలోచన లేకుండా విమర్శిస్తున్నారు.

(అంతరాయం )

అధ్యక్షా, ప్రతి హాస్టల్‌కు కొత్త బిల్డింగ్ మంజూరు చేశాము. ఇన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాము కనుక అభినందించమని కోరుతూ ప్రతిపక్షాలు సహకరించనందువల్ల ఇంతటితో ముగించి సెలవుతీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ః నిన్న జరిగిన ఇస్యూపై హౌస్‌లో అడ్జర్న్‌మెంట్ మోషన్ ద్వారా రెయిజ్ చేశారు. దానిపై హోం మినిస్టర్ గారు స్టేట్‌మెంట్‌చేస్తారు.

శ్రీ కె.జానారెడ్డిః అధ్యక్షా, నిన్న అనగా 15.11.2007 నాడు దళిత, గిరిజన సంఘాల వారు ఎస్సీ, ఎస్టీ నోడల్ ఏ జన్సీ సవరణల నిమిత్తం దళిత, గిరిజన ఐక్యవేదిక యొక్క ర్యాలీ మరియు ఛలో అసెంబ్లీ పిలుపు మేరకు ఇందిరాపార్కు వద్దగల ధర్నాచౌక్‌లో దాదాపు 1700 మంది 12 గంటలకు హాజరు కాగా ఆ సందర్భంలో వివిధ పార్టీ నాయకులు వారినుద్దేశించి మాట్లాడిన తరువాత సుమారు 1.30 గంటల ప్రాంతంలో వారు అసెంబ్లీ వైపు దూసుకొని రావడానికి ప్రయత్నించినారు. అసెంబ్లీ వైపు ఎటువంటి ప్రదర్శనలు రాకుండా నిషేధా జ్ఞలు అమలులో వున్నందున పోలీసులు వారిని అడ్డగించారు. ఎటువంటి బలప్రయోగం లేండా 127

మంది పురుషులు, 60 మంది స్త్రీలు మొత్తం 187 మందిని సిఆర్‌పిసి సెక్షన్ 151 ప్రకారం క్రైం నెంబర్ 325/07 క్రింద ప్రివెంటివ్ కస్టడీలోకి మాత్రమే తీసుకొని ఎటువంటి కేసులు పెట్టకుండా సుమారు మధ్యాహ్నం మూడు గంటల ప్రాంతంలో రిలీజ్ చేశారు. 1300 మందిని అదుపులోకి తీసుకొనలేదు. వారిని అరెస్ట్ చేసేక్రమంలో కొందరు అరెస్ట్ తప్పించుకునే ప్రయత్నంలో వెనుకవైపు, ఇతరవైపు, పక్కనున్న సందుల్లోకి పరుగెత్తారు. అయితే వారు తెచ్చుకున్న వాహనాలవైపు పోవటానికి వారిని అనుమతించడం జరిగింది. వారిని అరెస్ట్ చేసేటప్పుడు ఏ విధమైన బలప్రయోగం కాని, కనీసం ఎటువంటి లాఠీఛార్జ్ కాని చేయలేదు. కేవలం కొన్ని పత్రికలు ఊహించి అవాస్తవాలు ప్రచురించినట్లుగా అర్థమవుతున్నది. ఇట్టి ప్రోగ్రామ్‌ను విజువల్ మీడియా వారు కవర్ చేశారు. అందులో ఏ సందర్భంలోనూ పోలీసులు లాఠీఛార్జ్ చేసినట్లుగా కవర్ చేయలేదు. లాఠీఛార్జ్ చేసిన విషయం అవాస్తవం. అయినప్పటికీ వారు పరుగెత్తే క్రమంలో ఎక్కడైనా పడినా ఏ పోలీసు దగ్గరా లాఠీ లేని విషయాన్ని గౌరవ సభ్యులు గమనించాలి. అయినా మీ నుంచి వచ్చిన సూచనల మేరకు అది కూడా నిజమా కాదా తెలుసుకొని మళ్లీ మీకు తెలియజేస్తాను. కాని పోలీసు ఫోర్స్‌ను ఉపయోగించలేదు.
ఉ.11.00

లాఠీ ఉపయోగించలేదు. లాఠీ ఛార్జ్ చేయలేదు. ఒక్క పోలీసు వద్ద కూడా లాఠీ లేదు. విజువల్ మీడియాని చూసి అర్థం చేసుకోండి.

(అంతరాయం )

MR. SPEAKER : Now we will take up discussion on M.S.P. దీనిపై సుమారు గంటన్నర సేపు మాట్లాడారు. I am just telling you the agenda, which would be taken up. ఈ అంశాన్ని క్లోజ్ చేసి వరి మద్దతు ధరపై రిప్లై ఉంటుంది.

శ్రీ టి . దేవేందర్ గౌడ్ (మేడ్చల్): అధ్యక్షా, మంత్రిగారు చాలా విషయాలు చెప్పారు. అయినా నేను అనవసరమైన విషయాల ప్రస్తావన చేయదలచుకోలేదు. ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని జిఒ ఇష్యూ చేశారు. ఎస్‌ఇపి కంటే ఎక్కువ ఖర్చు పెట్టాలనే ఆలోచన ఉందని చెబుతున్నారు. అటువంటి ఆలోచన మీకు, మాకు ఉంది. ప్రతిపక్ష పార్టీలు కూడా అలా ఖర్చు చేస్తే బాగుంటుందన్నప్పుడు జిఒ ప్రాపర్‌గా ఇస్తే బాగుంటుంది. అందరనుకున్నది సక్రమంగా జరిగితే బాగుంటుంది. గత అనుభవాలు మనకున్నాయి. కేటాయింపులు చేసిన నిధులు ఏ విధంగా ఖర్చు అవుతాయనే దానిపై సరైన పద్ధతి లేదు. జనాభా ప్రాతిపదికపై రావలసిన నిధులు కూడా ఖర్చు కావడం లేదని ఈ ఉద్యమం జరుగుతుంది. ఈ ఉద్యమం ఎందుకు? లాఠీ ఛార్జి ఎందుకు? అపోజిషన్ పార్టీలు అడగవలసిన అవసరం ఏమి ఉంది? .........

డా. వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి: హోమ్ మినిస్టరుగారు లాఠీ ఛార్జి జరగలేదని క్లారిఫై చేసిన తరువాత దేవేందర్ గౌడ్‌గారు లాఠీ ఛార్జి జరగవలసిన అవసరమేమి ఉందని ఎలా అంటారు. అసలు నిన్న పోలీసుల వద్ద లాఠీలు లేవు .

శ్రీ టి. దేవేందర్ గౌడ్: మాకున్న సమాచారం ప్రకారం లాఠీ ఛార్జి జరిగిందని చెప్పాము. మాకు అభ్యంతరం లేదు. ఉద్యమం జరిగిందా, లేదా? మీ దగ్గరకు ఆల్‌పార్టీ డెలిగేషన్ వచ్చిందా, లేదా? ఇది వాస్తవం కాదా? కడుపు నొప్పి వస్తే మందు ఇవ్వమని డాక్టరు వద్దకు వెళతాము. సమస్య ఉంది కాబట్టి మీ

దగ్గరకు వచ్చారు. పరిష్కారం చేస్తానని చెప్పారు. అది సక్రమంగా చేయమని అడుగుతున్నాము. మూడు సంవత్సరాల కాలంలో ప్లాన్‌లో ఎస్‌సిలకు సంబంధించి మాట్లాడుతున్నాను. హౌస్‌లో ఇచ్చిన ఇన్‌ఫర్మేషన్ ప్రకారం రు.1100 కోట్లు ల్యాప్స్ చేశారు. ఖర్చు పెట్టలేదు. పాస్ చేశాము కాని యాక్చువల్‌గా ఖర్చు అయింది తక్కువ. 2004-5లో రు.82 కోట్లు ల్యాప్స్ అయ్యాయి. అదే పద్ధతిలో 2005-6లో రు.368 కోట్లు, 2006-7లో రు.591 కోట్లు ల్యాప్స్ అయ్యాయి. కేటాయింపులు రు.861 కోట్లు అయితే ఖర్చు అయింది మాత్రం రు.365 కోట్లు. ప్లాన్‌లో కేటాయింపులు జనాభా ప్రాతిపదికన ఉందా అంటే అది కూడా లేదు. భారతదేశం అంతటిలో అత్యధిక ప్లాన్ బడ్జెట్ ఉన్న ఏకైక రాష్ట్రం మన ఆంధ్రప్రదేశ్ అని ముఖ్యమంత్రిగారు ఢిల్లీలో సగర్వంగా చెప్పారు. ప్లాన్ బడ్జెట్ 24.6 శాతం ఉన్నా ఎస్‌సి, ఎస్‌టిలకు రు.7.5 కోట్లు కేటాయింపులు చేయాలి, ఆ విధంగా చేశారా? మీ లెక్కల ప్రకారం ఖర్చు అయ్యాయా? ఆఫీసులలో గ్రౌండ్‌లో ఒక రకంగా ఉన్నాయి. మీరొక రకంగా చెబుతున్నారు. ఫైనాన్సు డిపార్ట్‌మెంట్‌కు ఒక స్టాండ్ ఉంది. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీలకు ఫ్లో ఆఫ్ ఫండ్సు క్వార్టర్లీ రిలీజెస్ చూడండి. ఖర్చు కాకూడదని లాస్ట్ క్వార్టర్‌లో రిలీజ్ చేస్తారు. ఖర్చు కాకుండా ఉండాలని అలా చేస్తారు. మీరున్నప్పుడు, మేము ఉన్నప్పుడు అదే విధంగా జరిగింది. మార్చి 31కి ఖర్చు కాకుండా ల్యాప్స్ అయిన అమౌంట్సును క్యారీఫార్వార్డ్ అయి నెక్స్ట్ ఇయర్‌లో ఖర్చు చేసుకునే విధంగా జిఒలో అమెండ్‌మెంట్ తేవాలి. ఈ ఏజన్సీ నిధులు కూడా ఆ విధంగా క్యారీ ఫార్వార్డ్ చేసే విధంగా అధికారాలు ఇవ్వాలి. మంత్రిగారు గంటసేపు సుధీర్ఘ ఉపన్యాసం చేసి చాలా విషయాలు చెప్పారు. మా మంత్రిగారు చెప్పిన దానిగురించి గ్రౌండ్‌లో లైవ్ టెలీక్యాస్ట్ చూసి ఎస్‌సి, ఎస్‌టి, బలహీన వర్గాలకు అవకాశం ఇచ్చారని అందరూ ఆనందించవచ్చు. డిపార్ట్‌మెంట్సుకు పంపించే ఇన్‌ఫర్మేషన్, ఫైనాన్సుకు పంపించే ఇన్‌ఫర్మేషన్ ఒకలా ఉండదు. తండాకు, గూడెంకు మెయిన్ రోడ్డు పోతుంటే ఆ రోడ్డు అంతా సబ్‌ప్లాన్‌లో చూపిస్తారు. అంతేకాక ఒక వాటర్ ట్యాంక్ కట్టి గ్రామానికి ఒక ఎక్స్‌టెన్షన్ ఇస్తారు. అదే తండాకి, గూడెంకి ఎక్స్‌టెన్షన్ ఇస్తారు. ఎంటైర్ ప్లాన్‌లో ఎస్‌సిలకు ...........

(ఈ దశలో ముఖ్యమంత్రిగారు బయటకు వెళుతుంటే డా . నాగం జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రిగారు వెళ్లిపోతున్నార్ సర్ ఆపండి , ఇది ఎస్‌సి, ఎస్‌టిల సమస్య, వారికి వినే ఓపిక లేకపోతే ఎలా? అని అన్నారు.)

MR. SPEAKER This is not good. గవర్నమెంట్ రిప్లై అయిన తరువాత క్లారిఫికేషన్సు అడుగుతున్నారు. మీ డిమాండ్సు పెట్టండి. తరువాత గవర్నమెంట్ రిప్లై వస్తుంది. దేవేందర్‌గౌడ్‌గారు పూర్తి చేయండి.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి (వాయల్పాడు): ముఖ్యమంత్రిగారి కంటికి ఆపరేషన్ అయింది, మందు వేసుకోవాలని వెళుతున్నారు. ముఖ్యమంత్రిగారు, మంత్రిగారు కలెక్టివ్ రెస్పాన్సిబిలిటీ లేకున్నా ముఖ్యమంత్రిగారు వచ్చి మాట్లాడుతారు. What is this behavior? Is this the way he behaves? There should be some limit for everything.

డా. నాగం జనార్ధన్ రెడ్డి (నాగర్‌కర్నూల్): ఏమి బిహేవియర్ అంటే చెప్పవచ్చు కదా.
ఉ.11.10

ఆయన నా బిహేవియర్ గురించి మాట్లాడితే నేను పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చుకోవాలి కదా! మీరు మమ్మల్ని తిట్టించడానికేనా అక్కడ కూర్చున్నారు?

MR.SPEAKER: What is that? ఇప్పుడు మాట్లాడింది ఎవరు? Who is speaking? దేవేందర్ గౌడ్ గారు మాట్లాడుతున్నారు, let him complete అని చెబుతున్నాను. ప్రతి సారి మీరు ఇంటర్‌ఫియర్ అయి ఈ విధంగా మాట్లాడితే ఎట్లా? What am I saying? This is not good. Please sit down. If you want to divert the subject, it will not be permitted.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: ఇద్దరు మంత్రులు గంట సేపు మాట్లాడినా మేము ఓపికతో విన్నాము. వాళ్లు ఏం చేస్తున్నారో, ఏం చెబుతున్నారో విందామని ఒక్క నిమిషం కూడా డిస్టర్బ్ చెయ్యలేదు. మా ప్రభుత్వాన్ని, మా పార్టీని తిట్టినా మేము ఏమి మాట్లాడలేదు. మాకు ఒక్క అయిదు నిమిషాలు టైం ఇవ్వండి.

అధ్యక్షా, ఆ జీవోను మాడిఫై చెయ్యమని కోరుతున్నాము. నిజంగా సిన్సియారిటీ ఉంటే, ఆ జీవోను మాడిఫై చెయ్యండి. కొంతవరకైనా అది ఉపయోగపడుతుంది. మేము బ్రహ్మాండంగా సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నామని చెబుతున్నారు. నిరుపేదలైన పిల్లలకు మధ్యాహ్న భోజన పథకాన్ని మేము ప్రవేశపెట్టాము. ఈ ప్రభుత్వం 250 కోట్ల రూపాయలు దీనికి ఖర్చు పెడుతుంది, 120 కోట్ల రూపాయలు కేంద్రప్రభుత్వం ఇస్తుంది. 250 కోట్ల రూపాయలంటే నెలకు 20 కోట్ల రూపాయలన్నమాట. అన్నంతినే చిన్న పిల్లలు వాళ్లు. మధ్యాహ్న భోజన పథకానికి నాలుగు నెలలకు కూడా బిల్లులు ఇవ్వడం లేదు. మంత్రులను ఒక్క సారి వెళ్లి చూడమనండి. నాలుగు నెలలకు కూడా బిల్లులు ఇవ్వడం లేదు, వీళ్లంత పరిపాలన చేసేది. మధ్యాహ్న భోజనం పథకం పెట్టించి, కేంద్ర ప్రభుత్వం కూడా దీనిని ఇంట్రొడ్యూస్ చేసే పద్ధతిని తీసుకొచ్చాము. 61 లక్షల మంది చిన్న పిల్లలు. నేను తిడితే ఏమో కోపం వస్తుందని అంటున్నారు. ఇటువంటి పరిపాలన ఉంది. రెడ్యానాయక్ గారు చెబుతుంటే ముఖ్యమంత్రి గారు చాలా ఆనందపడిపోతున్నారు. మీ పరిపాలన సక్రమంగా ఉంటే 310 మంది ఎందుకు చనిపోయారు, తిండి ఎక్కువై చనిపోయారా? 310 పిల్లలు చనిపోతే మీకు, మాకు సిగ్గు ఉండాలి. మన పరిపాలనను చూసి మనం తలవంచుకోవాలి. వసతులు లేక ఈనాడు చనిపోయారు. డిపార్ట్‌మెంట్, హైకోర్ట్ ఇచ్చిన ఇన్‌ఫర్మేషన్ ప్రకారం 1700 హాస్టల్స్‌లో త్రాగడానికి నీళ్లు లేవు. ఇది మీ పరిపాలనలో చేస్తున్న గొప్ప కార్యక్రమాలు. నేను ఒక హాస్టల్‌లో పడుకున్నాను. అక్కడ పిల్లలు గోనెసంచెలను కుట్టుకొని పడుకుంటున్నారు, ఈ మహానుభావులు సప్లై చేసిన దుప్పట్లు ఏ విధంగా ఉన్నాయంటే మనం దోమతెరలు పెట్టుకుంటాము కదా అట్లా మొత్తం రంధ్రాలున్నాయి. అది కప్పుకుంటే చలి వేస్తుంది. ఆ విధంగా పిల్లలు చెబుతున్నారు. రాష్ట్రంలో పరిస్థితులు ఏ విధంగా ఉన్నాయో చూడండి. నేను నిన్న కూడా రెడ్యానాయక్ గారికి చెప్పాను. ఈ పరిస్థితులు వేరు, గ్రౌండ్‌లెవల్‌లో ఇంకొక రకంగా ఉన్నాయి. 5300 హాస్టల్స్ ఉన్నాయి. నేమ్స్ రాసి, మీ ఛాంబర్స్‌లో పెడతాము. 294 మంది మెంబర్స్‌తో లాట్రీ తీయిద్దాము. ఆ విధంగా వారిని హాస్టల్స్‌కి పంపించండి. హాస్టల్స్‌లో సౌకర్యాలు బ్రహ్మాండంగా ఉన్నాయి అనంటే మాకు రాజకీ యాలు అవసరం లేదు, మేము నమస్కారం పెట్టి వెళ్లి పోతాము.

అధ్యక్షా, ఎంత దుర్మార్గంగా ఉన్నాయంటే అక్కడ అంత దుర్మార్గమైన పరిస్థితులున్నాయి. ఇక్కడేమో బ్రహ్మాండంగా మాటలు చెబుతున్నారు. పోనీ నేనంటే ఒక రాజకీయపార్టీ నుండి డిబేట్ చేస్తున్నాను. ఈనాడు NHRC నోటీసు పంపించింది చీఫ్‌సెక్రెటరీ గారికి. మానవ హక్కులన్నీ రాష్ట్రంలో భ్రష్టుపట్టిస్తున్నారు, పిల్లలు

చనిపోతున్నారని నోటీసు ఇచ్చింది. ఇంక ఇంతకంటే ఏమి కావాలి. మీ ముఖ్యమంత్రి గారికి, చీఫ్ సెక్రటరీ గారికి నోటీసు ఇచ్చింది.

MR. SPEAKER: I have a suggestion. దేవేందర్ గౌడ్ గారు one small suggestion. హాస్టల్స్ పైన కంటిన్యూగా చర్చ వస్తుంది కాబట్టి one suggestion to the House. మనకున్న ఎస్.సి, ఎస్.టి, బి.సి హాస్టల్స్‌లో ప్రతి శాసనసభ్యుడు రెండునెలలకు ఒకసారి విజిట్ చేసి ఆ రాత్రి అక్కడ పడుకుందాము. We will all go there and spend one night each. We will try to improve the position. ఇది కంపల్‌సరీ, మ్యాన్‌డేటరీ ఇది. ఆ హాస్టల్స్ శాసనసభ్యులందరం కూడా ఒక రాత్రి నిద్ర చేద్దాము. హాస్టల్ కమిటీలకు ఛైర్మన్లు కూడా గౌరవశాసనసభ్యులే కాబట్టి we will spend one night each మన మన నియోజకవర్గాలలో. This is the suggestion to the House.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ : అధ్యక్షా, గౌరవసభాధ్యక్షులని నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. Please send a note to the Government. వాళ్లందరినీ కూడా రిక్వెస్ట్ చెయ్యమని చెప్పండి. అక్కడ పడుకుంటే ఆటోమ్యాటిక్‌గా తెలుస్తుంది. I request you Hon'ble Speaker Sir, ముందు మీరు స్టార్ట్ చెయ్యండి.

మిస్టర్ స్పీకర్ : ఇవ్వాళ ఫ్రైడే. రేపే స్టార్ట్ చేస్తున్నాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ : మీరు లాట్రీ తీసి ఆ లాట్రీలో వచ్చిన హాస్టల్‌కి వెళ్లండి.

మిస్టర్ స్పీకర్ : లేదు లేదు. నా నియోజకవర్గంలో ఏదో ఒక హాస్టల్‌కి వెళ్లి, సర్‌ప్రైజ్ విజిట్ చేసి ఆ రాత్రి అక్కడ పడుకుంటాను.

SRI T.DEVENDER GOUD: O.K. Thank you Sir. ఆ విధంగా అందరం వెళ్తే అందరికీ తెలిసి వస్తుంది. వాస్తవాలు బయటకి వస్తాయి. ఎంత మంది శాసనసభ్యులు వెళ్లారో, వారి పేర్లను రెండు నెలలకు ఈ హౌస్‌లో ప్రకటిస్తే అందరికీ తెలుస్తుంది. అది ఇంప్లిమెంట్ చెయ్యండి. సంక్షేమం గురించి బాగా చేస్తున్నామని ఇక్కడ మాట్లాడం కాదు. సంక్షేమం బాగా లేదు. మీరు అవలంభిస్తున్న పద్ధతులు బాగోలేవు. కాబట్టి ఈ జీవోను మాడిఫై చెయ్యండి. పేద ప్రజల ఆగ్రహం కట్టలు తెంచుకోక ముందే సరైన పద్ధతిలో ముందుకు పోవాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

డా.జి. విజయరామారావు (ఘనాపూర్): అధ్యక్షా, నోడల్ ఏజెన్సీ ఎస్టాబ్లిష్ చెయ్యాలనే డిమాండ్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత, రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరువాత షెడ్యూల్డ్ కులాల, తెగల శాసనసభ్యులు మొదటి సంవత్సరం నుండి ప్రభుత్వం వెంటపడుతున్నారు, ఆయన్ని డిమాండ్ చేస్తున్నారు. దీని నేపథ్యం ఏమిటి? నోడల్ ఏజెన్సీని ఏర్పాటు చెయ్యవలసిన అవసరం ఎందుకు వచ్చింది? ఈ మూడున్నర సంవత్సరాలలో కనిపించిందా? గతంలో కనిపించలేదా? ప్రతిసంవత్సరం కూడా కేటాయింపులలో నిధులు కనిపిస్తున్నాయి కాని ఆ నిధులను రిలీజ్ చెయ్యడంలో, ఖర్చుపెట్టడంలో ఘోరంగా ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేసాయి. అందువల్లనే అనేక సంక్షేమ కార్యక్రమాలు ముఖ్యంగా, దళిత వాడలలో, గిరిజన తండాలలో కుంటుపడింది. నోడల్ ఏజెన్సీ పరిధిలో అనేక శాఖల నిధులను సమకూర్చి మొబిలైజ్ చేసి, ఖర్చు పెడితే

అభివృద్ధి జరుగుతుందని అన్ని పార్టీల వాళ్లము చెబుతున్నాము. రెడ్యా నాయక్ గారు చాలా విషయాలు మాట్లాడారు. ఆయన ఏమన్నారంటే, వాళ్లు గౌన్లు ఇస్తే మేము స్కర్ట్స్ ఇచ్చాము, వాళ్లు షర్ట్స్ ఇసే, మేము ఫ్యాంట్స్ ఇచ్చాము. వాళ్లు వాటర్ సప్లై చేస్తే ఓహెచ్ఎస్ఆర్ ఇస్తున్నాము, వాళ్లు ఓహెచ్ఎస్ఆర్ ఇస్తే మేము ఫ్లష్ ఇస్తున్నాము అని అన్నారు. సోషల్ వెల్ఫేర్ మినిస్టర్ గాని, రెడ్యానాయక్ గారు ఒకసారి చూడండి.
ఉ 11.20

ఈనాటి సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్‌లో అన్ని జిల్లాలలో చదువుకొనే వాతావరణం వుందా అక్కడ? మీ రిజల్ట్స్ పర్సెంటేజీ ఏమి వుంది? ఒకవేళ అంత సమర్థవంతంగా సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్‌ను మనం నడుపుకోగలిగితే ఈనాడు ఈ కాన్‌సెప్ట్ స్కూల్స్ ఆలోచన గవర్నమెంట్‌కు ఎందుకు వచ్చింది సార్? ఒకవేళ కాన్‌సెప్ట్ స్కూల్స్ సోషల్ వెల్ఫేర్ స్కూల్స్‌లాగా అనిపించాయా వాళ్లకు? అనిపిస్తే ఈ సోషల్ వెల్ఫేర్ స్కూల్స్‌ను, మిగతా స్కూల్స్‌ను కూడా తెచ్చే ఆలోచన వుండేది? ఈ సోషల్ వెల్ఫేర్ స్కూల్స్ ఎట్లా అన్నా పోనీ, వాటి పరిస్థితిని వాటికి వదిలిపెడదాం. 25 జిల్లా పరిషత్ స్కూల్స్‌నో, ఇంకేదో స్కూల్స్‌నో చూసి కాన్‌సెప్ట్ స్కూల్స్‌ను గురించి ఆలోచించగలిగిన ప్రభుత్వం ఈనాడు సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్ తరపున నడుస్తున్నటువంటి అనేక హాస్టల్స్‌లో ప్రాథమిక వసతులు కల్పించడంలో గత ప్రభుత్వంలో జరగలేదు, ఈ ప్రభుత్వంలో కూడా జరగలేదు.

( అంతరాయం )

శ్రీ ఈ. దయాకర్‌రావు (వర్ధన్నపేట): మా ప్రభుత్వం ఎందుకయ్యా?

డా.జి. విజయరామారావు : అప్పుడు లేవు, ఇప్పుడూ లేవు సార్. మా అభిప్రాయం చెప్పకూడదా?

MR.SPEAKER: Please address the Chair and continue.

డా.జి. విజయరామారావు : సార్, రెడ్యానాయక్ గారు ఏ హాస్టల్స్‌ను చూశారు, ఎక్కడ చూశారు? అక్కడ మురుగుదొడ్లు ఎట్లా వున్నాయి? నీటి సరఫరా ఎట్లా వుంది? పారిశుధ్యం ఎట్లా వుంది? పిల్లలకు వున్న అకామిడేషన్ ఎంత? ఎన్ని రూములు వున్నాయి? మరి మీరు ఏ హాస్టల్‌ను సందర్శిస్తే, ఏ జిల్లా ద్వారా అంత ప్రమాణమైన సంతృప్తి జరిగిందో మాకు తెలియదు గానీ ఇప్పుడు మీరు ప్రతిపాదించారు సార్ ప్రతి శాసన సభ్యుడూ వెళ్లి చూడాలని. చూసి వచ్చిన తరువాత, మన శాసన సభ్యులు అందరూ ఇప్పుడు హాస్టల్స్‌ను సందర్శిస్తారు. రాత్రి బస చేస్తారు. చేసిన తరువాత వసతులు లేవని నివేదించిన తరువాత అయినా రెడ్యా నాయక్ గారి ప్రభుత్వం స్పందించాలి కదండీ. మేము గతంలో రాత్రి పడుకొని వుండకపోవచ్చు. దేవేందర్ గారు వారు కూడా పగటిపూట పోవచ్చు. మేము కూడా చూసి జిల్లా కలెక్టరుకు, జిల్లా యంత్రాంగానికి అనేక సందర్భాలలో రిప్రజెంటేషన్ చేశాము. ఎక్కడా కూడా ప్రభుత్వ అధికార యంత్రాంగం స్పందించిన పాపాన పోలేదు. సందర్శించి మనం అడిగినంత మాత్రాన ఎక్కడా, ఏమీ జరగలేదు సార్. ఈ నోడల్ ఏజెన్సీ ఏర్పాటుకు వెనుకవున్న నేపథ్యం ఏమిటి? గతంలో ఇరవై అయిదు సంవత్సరాల కాలం నుండీ ఈ యస్‌సిపి కాంపోనెంట్ ప్రభుత్వ ఆలోచన క్రమమైనప్పటి నుండి ఎన్నడూ కూడా ప్రభుత్వం ఈ నిధులను ఉపయోగించే ప్రయత్నం చేయలేదు. కాబట్టి ఇప్పుడైనా మీరు తెల్లవారి లేస్తే ఇందిరమ్మ జపం, రాజీవ్ జపం, ఇంకేదో జపాలు చేస్తున్నారు. కాబట్టి మీరు నోడల్ ఏజెన్సీ ద్వారా మేము అడిగింది ఏమని అడిగాము సార్? ఏ ప్రభుత్వం చేయలేనిది

అడగలేదు సార్. ప్రభుత్వ పరిధిని దాటి అడగలేదు. మీరు ఎట్లా ఖర్చు పెడతామని అంటున్నారు. అనేక శాఖలలో లభ్యమయ్యే నిధులను నోడల్ ఏజెన్సీ పరిధిలోనికి తీసుకురాకపోతే ఆ నిధులు సక్రమంగా ఖర్చు పెట్టే అవకాశం లేదు. ఇంకొక అంశం కూడా సార్. ఆర్థిక ప్రణాళిక శాఖలు బడ్జెట్ ప్రతిపాదనలు తయారుచేసేటప్పుడు అనేక శాఖల నుండి వారు ఆ సంవత్సరంలో చేపట్టే కార్యక్రమాల రూపకల్పన జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్ ః పూర్తి చేయండి.

డా.జి. విజయరామారావు ః ఈ యస్‌సిపి., కాంపోనెంట్ క్రింద నోడల్ ఏజెన్సీ అనేక శాఖల నిధులు సమకూర్చుకొని ఈ కార్యక్రమాల రూపకల్పన చేసి ప్రధాన పర్టిక్యులర్ సంవత్సరంలో బడ్జెట్‌లో చేయవలసిన కార్యక్రమాలు, వాటి కేటాయింపులు నోడల్ ఏజెన్సీ ద్వారా ఫైనాన్స్ డిపార్టుమెంట్‌కు, అనేక శాఖలకు ప్రతిపాదనలు పోవాలి, కేటాయింపులు జరగాలని మేము అడిగాము. నోడల్ ఏజెన్సీకి నిధులు సమకూర్చకుండా వారి పరిధిలో తీసుకురాకుండా బడ్జెట్‌లో ఆర్థిక ప్రణాళిక శాఖల కార్యక్రమాలను పొందుపరిచాక సంబంధించిన నిధులను యస్‌సిపి., కాంపోనెంట్ క్రింద చూపెట్టక పోతే నోడల్ ఏజెన్సీ ద్వారా జరిగేది ఏమీ వుండదు. తరువాత ఇంకొక అంశం. ఇందులో ఇంతకు ముందే మిత్రులు చాలామంది చెప్పారు. కేటాయింపులు జరుగుతున్నాయి కాని చివరి క్వార్టర్‌లో నిధులు రిలీజ్ చేస్తే ఖర్చు జరగడం లేదు. ఇందులో చాలా స్పష్టంగా మేము డిమాండ్ చేసేది, అడిగింది ఏమిటంటే సార్ ఈ నిధులు నాన్–లాప్సబుల్. అంటే ఈ నిధులు ఈ సంవత్సరం ఖర్చు పెట్టకపోతే మళ్లీ వచ్చే సంవత్సరం ఆ నిధులను ఖర్చు చేయగలిగిన నోడల్ ఏజెన్సీని నాన్–లాప్సబుల్, నాన్–ట్రాన్స్‌ఫరబుల్. ఈ అధికారం నోడల్ ఏజెన్సీకి ఇవ్వవలసిన అవసరం వుంది. ఇవన్నీ అడిగితే సార్, ఇవి కాకుండా ఇంకొక ప్రధానమైన అంశం. యస్‌టి.లకు సంబంధించినంత వరకూ తెలంగాణా ప్రాంతములో దాదాపు 12 శాతం వుంటుంది. ప్రభుత్వ పరంగా సమైక్య ఆంధ్రలో యస్‌టిలకు లభ్యమయ్యే నిధులు ఎన్ని సార్? ఆరు శాతం దగ్గరలోనే వుంది. తెలంగాణా ప్రాంతములో ఎక్కువ మంది పన్నెండు శాతం గిరిజనులు వున్నారు. కాబట్టి నోడల్ ఏజెన్సీ క్రింద ఈ నిధులు తీసుకువస్తే అయినా మరి మీరు పూర్తి స్థాయిలో ఖర్చు పెట్టే అవకాశం వుంటుంది. అట్లాగే గిరిజన ప్రాంతములో గిరిజన గుడెంలు, తండాలను గురించి నిన్న మేము అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము. గిరిజన తండాలను, గిరిజన గూడెంలను గ్రామ పంచాయితీలుగా ప్రభుత్వం ఏర్పాటు చేయాలని అడిగితే మీరు ఆ మంత్రిగారితో సమావేశం ఏర్పాటు చేశారు. మా డిమాండ్ ఏమంటే, ఎందుకు అడిగామంటే సార్ ఈ యస్‌సిపి నిధులు ఆ గిరిజన గూడెంలు, తండాలు వారికి అవసరాలు ఏమున్నాయో? వారికి రోడ్డుకా, మంచి నీళ్లకా, పాఠశాల భవనాలకా అని ప్రణాళిక తయారుచేసి పంపించే అవకాశం వుంటుంది. అన్ని గిరిజన గ్రామ పంచాయితీల నుండి వారి డిమాండ్ ఫోకస్ చేయగలుగుతారు, ప్రొటెక్ట్ చేయగలుగుతారని గిరిజన తండాలను, గూడెంలను గ్రామ పంచాయితీలుగా మార్చవలసిన అవసరం వుందని ప్రభుత్వ నిర్ణయం అడిగితే మీరు మాకు అవకాశం ఇవ్వలేదు. మంత్రిగారు నిన్న చెప్పారు సార్. సమావేశంలో వారు తేటతెల్లం చేసింది ఏమంటే వారి శాఖ తరపున గిరిజన తండాలను, గూడెంలను గ్రామ పంచాయితీలుగా మార్చాలనే ప్రతిపాదన పంచాయితీ రాజ్ శాఖకు పంపించారు. ఇది ప్రభుత్వ పరిధిలో వుందని వారి శాఖ తరపున చేసిన ప్రయత్నాలు మంత్రిగారు చెప్పడం జరిగింది. నిజంగా గిరిజన గ్రామాలు, గూడెంలను గ్రామ పంచాయితీలుగా ఏర్పాటు చేయాలని వారి జనాభాకు అనుకూలంగా నిధులు కేటాయించాలని మేము తెలంగాణా రాష్ట్ర సమితి పక్షాన మొదటి నుంచీ డిమాండ్ చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ ః పూర్తి చేయండి.

డా.జి. విజయరామారావు ః నోడల్ ఏజెన్సీ నామమాత్రమైన నోడల్ ఏజెన్సీ కాదు. వారికి నిధులు వారి పరిధిలోకి పూల్ చేయవలసిన అవసరం వుంది. వారు పర్యవేక్షణ చేయవలసిన అవసరం వుంది. 789,796 ఈ హెడ్ ఆఫ్ అకౌంట్ క్రింద ఎప్పుడు జమ అవుతాయని మీరు ఇస్తున్నారు సార్. ఒకవేళ వారు ఖర్చుపెట్టక మిగిలిపోతే సంవత్సరం చివరిలో నోడల్ ఏజెన్సీ ఈ అకౌంట్ క్రింద తీసుకుంటామని చెప్పడం జరుగుతుంది. మా డిమాండ్ ఏమంటే ముందుగా మొదట్లోనే బడ్జెట్ కేటాయింపులు జరిగేటప్పుడు శాఖల వారీగా ఏజెన్సీ పరిధిలో, ఈ నోడల్ ఏజెన్సీ పరిధిలో నిధులు సమకూర్చి ఈ అకౌంట్స్ క్రింద జమచేసి, ఇవి ల్యాప్స్ కాకుండా, ట్రాన్స్‌ఫర్ కాకుండా వుండాలనేది యస్‌సిల, యస్‌టిల సమగ్ర అభిప్రాయం. ఈ 118 జీవోను సవరించవలసిన అవసరం వుంది. మీరు సవరించకపోతే నామమాత్రమైన 117 జీవోను సవరించి అందులో ఆర్థిక శాఖ సెక్రటరీని ఒకరిని కలిపి ఆ కమిటీలో సభ్యులుగా చేసి మేము జీవోను సవరించాము, అంతా అయిపోయింది అంటే ఇది ఏ మాత్రం ఆమోదయోగ్యం కాని జీవో సార్. తక్షణమే ప్రభుత్వం మేము అడిగిన డిమాండ్లను కన్సిడర్ చేసి, ఈ జీవోలో పొందుపరచాలని మేము కోరుతున్నాము.

శ్రీ ఎం.ఏ. గఫూర్ (కర్నూలు)ః అధ్యక్షా, ఇది దురదృష్టకరమైన పరిస్థితి. అంటే నోడల్ ఏజెన్సీ అనేటటువంటి డిమాండ్ మీద చాలా చర్చ జరిగి గొడవ అయిన తరువాత నోడల్ ఏజెన్సీని పెడతామని అన్నారు. ఇప్పుడేమో ఈ నోడల్ ఏజెన్సీని ఈ పద్ధతిలో పెట్టాలని ఇన్ని రోజుల నుండీ మేము అడుగుతూనే వున్నాము. ప్రభుత్వం మాత్రం కన్నీరు కారుస్తున్నట్లుగా నటిస్తుంది తప్ప వాస్తవంగా ప్రేమ లేదు మాకు అనేది చెప్పుకుంటుంది. ఎందుకంటే నిజంగా సాంఘిక సంక్షేమ మంత్రిగారు, గిరిజన సంక్షేమ మంత్రిగారు కానీ వారు చెప్పిన ఉపన్యాసాలు విన్నాము. వారు అంత బాగా చేసి వుంటే ఈ రోజు గ్రామీణ జీవితంలో యస్‌సిలు, యస్‌టిల పరిస్థితి ఎట్లా వుంది? ఉదాహరణగా చెబుతున్నాను. హాస్టల్స్ ఎంత దయనీయంగా వున్నాయి, ఏమైనా పెంచాలనే ఆలోచన వుందా సార్ వీళ్లకు? నిజంగా ఇన్నిసార్లు అడిగిన తరువాత అయినా స్పందించాలా? పిల్లలు హైదరాబాద్‌కు వస్తే లాఠీలతో కొట్టి తరిమి వేశారు తప్ప వాళ్లకు పెట్టే తిండి కూడా ఒక్క పైసా పెంచామని చెప్పేటటువంటి పద్ధతిలో ప్రభుత్వం వ్యవహరిస్తుందా? కాబట్టి మేము సిపిఐ(యం) పార్టీ తరపు నుండి ఏజెన్సీని డిమాండ్ చేస్తున్నాము. అట్లాగే ఈ డబ్బును పూల్ చేయాలని అడుగుతున్నాము. ఎవరి భిక్ష కాదు సార్ ఇది. ఆధిపత్యం ఎవరికో ఒకరికి లేదు సామాజిక తరగతిపై. ఎవరైతే ఈ జనాభాలో అట్టడుగున వున్న ప్రజానీకం స్వాతంత్ర్యానికి ముందు నిర్లక్ష్యం చేయబడ్డారో, స్వాతంత్ర్యం తరువాత కూడా నిర్లక్ష్యం చేయబడుతున్నారు.

ఉ.11.30

ఇటువంటి ప్రజానీకానికి జనాభా దామాషా పద్ధతిలో ఖర్చు పెడుతున్నాము. ఈ నోడల్ ఏజెన్సీ గురించి విడుదల చేసిన జీవో మా ముఖం మీద పడవేసి మీరు అడిగారు మేము ఇచ్చాము సంతృప్తి పడండని అంటున్నారు. ఏమున్నది సార్, దీనిలో. దీనిలో ఫైనాన్స్ కాంకరెన్సు లేదు. రీ అప్రాప్రియేషన్ ఎట్లా జరుగుతుంది. ఏ డిపార్టుమెంటుకు ఆ డిపార్టుమెంటు చేసుకోగలుగుతుందా? నిధులు అన్ని డిపార్టుమెంట్లు నుండి పూల్ అప్ చేయాలంటే ఫైనాన్స్ డిపార్టుమెంటు మంజూరు కావాలి. వారి ఆమోదము కావాలి. ఫైనాన్స్ డిపార్టుమెంటు concurrence ఈ జీవోలో కనబడడం లేదు ఒకటి. రెండోది దీని ప్రకారం వివిధ డిపార్టుమెంట్లకు మేము డబ్బులు కేటాయిస్తాం. Ear-marked funds ఉంటాయి. SC,ST, BC లకు

కేటాయించిన ఫండ్స్ గురించి రెండు మాసాలకు ఒకసారి వీరు కూర్చొని సమీక్షించుకుంటారు. ఒక వేళ ఖర్చు పెట్టకపోతే చివరలో ఏక్కడ అవసరమైతే అక్కడకు మారుస్తాం అంటున్నారు. మార్చే అధిరారం వీరికి లేదు. ఇప్పుడు మంత్రి గారిని మాత్రం అధ్యక్షునిగా పెట్టి ఆ డిపార్టుమెంటు సెక్రటరీస్ ను మెంబర్సు గా పెట్టి ఒక నోడల్ ఏజెన్సీని ఏర్పాటు చేశారు. జిల్లా స్థాయిలో యంత్రాంగం లేదు. నిధులు ఎక్కడ ఖర్చు అవుతాయి సార్? నిధులు జిల్లా స్థాయిలో ఖర్చు అవుతాయా? లేక రాష్ట్ర స్థాయిలో ఖర్చు అవుతాయా? మరి జిల్లాల్లో కలెక్టర్లకు అప్పగించారట. ఇన్నాళ్లు వాళ్ళు బాగా చేసి ఉంటే అసలు ఈ అవస్థ ఎందుకు వచ్చేది మనకు. జిల్లా స్థాయిలో, మండల స్థాయిలో యంత్రాంగం లేదు. ఒక రాష్ట్ర స్థాయిలోనే యంత్రాంగాన్ని పెట్టారు. వాళ్ళు కూడా ఖర్చు పెట్టకపోతే సమీక్షించి అవసరమైన చోటుకు మారుస్తాం అంటున్నారు. ఖర్చు పెట్టకపోతే అని తెలిస్తే కదా సార్. మంత్రులు ఇద్దరూ వినండి. 2006-07 సంవత్సరంలో మీరు యస్‌సి సబ్ ప్లాన్ లో ఇరిగేషన్ కోసం 23.37 కోట్ల రూపాయలు చూపించారు. కాని యస్‌సి సబ్ ప్లాన్‌లో ఇరిగేషన్ కోసం 710.45 లక్షలు ఖర్చు పెట్టినట్లుగా చూపిస్తున్నారు. యస్‌సి సబ్ ప్లాన్ లో ఇరిగేషన్ కోసం 700 కోట్ల రూపాయలు ఖర్చు పెడతారా సార్? అంటే ఇరిగేషన్ డిపార్టుమెంటు వారు ear-marked funds చూపించాలి కాబట్టి వారు ఖర్చు పెట్టిన 700 కోట్ల రూపాయలు చూపిస్తున్నారు. ట్రైబల్ సబ్ ప్లాన్ లో 2006-07 సంవత్సరానికి సంబందించి 432 కోట్ల రూపాయలు ఆ పద్దు క్రింద చూపించి ఇరిగేషన్ లో 622 కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నట్లుచెప్పినారు. అంతే కాదు మీరు వివిధ డిపార్టుమెంట్లుకు డబ్బులు కేటాయించిన తరువాత ఈ డిపార్టుమెంట్లు రొటీన్‌లో ఖర్చు పెట్టేస్తారు. ఈ వర్గాల ప్రజలకు న్యాయం చేయరు. మీకు లెక్క చూపించాలి కాబట్టి వీళ్ళు ఖర్చు పెట్టిన్నట్లు చూపిస్తూ ఉంటే, మీరు బ్రహ్మాండంగా ఉందనుకొని ఆనందపడి పోతున్నారు. మన రెడ్యానాయక్ గారి ఉపన్యాసం వింటే 6.6 శాతం కాదు 8 శాతం ఖర్చు పెట్టిన్నట్లు చెబుతున్నారు. వారు చెప్పిన్నట్లు ఖర్చు పెట్టి ఉంటే ఈ దౌర్భాగ్యం గిరిజనులకు ఎందుకు? ఈ రోజు జనాలు మందులు లేకుండా చనిపోతున్నారు. నిన్న కమ్యూనిటి హెల్త్‌వర్క్‌ర్స్ వస్తే మంత్రి గారి వద్దకు తీసుకువెళ్ళాం సార్. వారికి ఇచ్చే జీతం నెలకు రూ. 400 లు కూడా 10 నెలలుగా ఇవ్వడం లేదు. ఇది గిరిజనుల సంక్షేమం. మీరేమో ఇది మెడికల్ డిపార్టుంటు వాళ్ళు చూడాలంటారు. అంటే వెరశి వాళ్ళ మీద వీళ్ళు , వీళ్ళ మీద వాళ్ళు తోసేసుకుంటున్నారు. యస్ సి సబ్ ప్లాన్ లో ఖర్చు పెడుతున్నట్టు చూపిస్తున్నారు తప్ప ప్లాను అమలు చేయడం లేదు. కాబట్టి మేము ఏమి అడుగుతున్నామంటే మీరేదైతే నోడల్ ఏజన్సీని ఏర్పాటు చేస్తున్నామని చెప్పారో ప్లాను చేసే అధికారం కూడా వారికి ఉండాలని. మనీ అంతా ఒక చోట పూల్ అప్ చేస్తే యస్‌సి, యస్టి వర్గాల సంక్షేమానికి ఏమేమి కావాలో ఆ నోడల్ ఏజెన్సీ డిసైడ్ చేసుకుంటుంది. అప్పుడే అ ఖర్చు పెట్టిన డబ్బులు ప్రజలకు నేరుగా చేరతాయి. ఒక వేళ ఏ సంవత్సరమైనా ఏ కారణం వల్లనైనా ఖర్చు కాకపోతే ఈ ఫండ్స్ ను non-lapsable గ ట్రీట్ గా చేయండి. ఎందుకు ఆమోదింపబడినటువంటి బడ్జెట్ నుండి ఎలకేట్ చేస్తున్నాం? ఈ బడ్జెట్ non-lapsable, non-transferable పద్దు క్రింద పెట్టి ఆ విధంగా జీ.ఓ ను సవరించండి. నోడల్ ఏజన్సీ అనేది పేరుకు ఇచ్చారు. కేవలం మా సంతృప్తి కోసం ఇచ్చారు తప్ప దీనికి ఎలాంటి విలువ లేదు? Finance concurrence లేదు. కాబట్టి ఈ G.Oను సవరించాలని మేము డిమాండ్ చేస్తున్నాం. ఎందుకంటే Chief Whip గారు నాయకత్వం వహిస్తే ఇట్లా అయిపోయింది దళితుల పరిస్థితి.

MR.SPEAKER: What is your clarification?

శ్రీ యన్. కిరణ్ కుమార్ రెడ్డి : సర్, ఆ రోజే ఇది క్లారిఫికేషన్ అని చెప్పాం. మీరు ఒకటిన్నర గంటల సేపు క్లారిఫికేషన్ అడిగారు. క్లారిఫికేషన్ మినిస్టరు గారు ఇచ్చారు. మరల ఈ రౌండ్ ఏమిటి సార్. ఎన్ని రౌండ్స్ ఉంటాయి సార్. వేరే సబ్జక్టు paddy కు పోదాం .

శ్రీ ఎం.ఏ. గఫూరు : దయచేసి చీఫ్ విప్ గారు గమనించాలి. మీ లాంటి వాళ్ళు నాయకత్వం వహించబట్టే దళితుల పరిస్థితి ఇలా తయారైందని బయట అందరూ అనుకుంటున్నారు. దళితుల గురించి కొద్దిగా ఆలోచించండి.

శ్రీ యన్. కిరణ్‌కుమార్ రెడ్డి : సర్, కాంగ్రెస్ పార్టీ అంటే యస్‌సి, యస్టీ, మైనార్టీలకు, దళితులకు కంచు కోట లాంటిది. కాబట్టే కాంగ్రెసు పార్టీకి ఇంత ప్రతిష్ట ఉంది. మేము చేసినంత మిగతా వారు ఎవ్వరు చేయరు, చేయబోరు కూడా. దానిలో డౌట్ అక్కర లేదు. ఎంత ప్రయత్నం చేసినా ఈ క్రెడిట్ మీకు రాదు. మావల్ల వచ్చింది కాబట్టి ఆ క్రెడిట్ మాకే వస్తుంది.

శ్రీ ఎం.ఏ. గఫూరు : కాంగ్రెసు పార్టీ ఏమి చేస్తుందో ప్రజలు తేలుస్తారు. క్రెడిట్‌ను వారినే తీసుకోమనండి. G.O ను సవరించమనండి. నిదులను ఫూల్ అప్ చేయండి. మండల స్థాయిలో యంత్రాంగాన్ని ఏర్పాటు చేయండి. ఒక వేళ ఖర్చు కాక పోతే లాప్స్ కాకుండా చర్యలు తీసుకోండి. మీ పార్టీకి, ప్రభుత్వానికి క్రెడిట్ దక్కుతుంది. క్రొత్త జీవో ఇవ్వండి. మీరు ఎంత మంది దళితులను లాఠీలతో కొట్టించ లేదు? ఇంతకు ముందు హాస్టలు పిల్లలను కొట్టిస్తే వారి కాళ్ళు, కళ్ళు పోయాయి. కనుక నేను చెప్పేది ఏమిటంటే గిరిజనులు, దళితులు ఆందోళన చేస్తే అణచి వేయడం కాదు, జనాభా ప్రాతిపదికన దామాషా ప్రకారం వారి నిధులు వారికి ఖర్చు పెట్టే విధంగా చేయండి. మీరు అన్యాయం చేసినారు కాబట్టి ఆ అన్యాయాన్ని సరిచేయండి. ఇది అన్యాయమని సిపియం పార్టీ ఖండిస్తుంది. ఈ విషయం గవర్నమెంటుకు చెప్పాలి సార్.

శ్రీ జి. దేముడు (చింతపల్లి): అధ్యక్షా, స్వాతంత్ర్యం వచ్చి 60 సంవత్సరాలు కావస్తున్నా ఇప్పటివరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యస్‌సి, యస్టీ ల కోసం బడ్జెట్‌లో ఎంతో కొంత ఎమౌంట్ కేటాయించడం జరుగుతుంది తప్ప ఆ కేటాయించిన డబ్బులు వారి కోసం కరెక్టుగా ఖర్చు పెట్టి వుంటే ఈ రోజు నోడల్ ఏజెన్సీ పెట్టవలసిన అవసరం రాక పోయేది. మరి ఇంత వరకు కేటాయించిన డబ్బు వారికి సక్రమంగా ఖర్చు పెట్టినారా? ఆ బడ్జెటును రకరకాలుగా వేరువేరుగా మార్పులు చేస్తున్నారు. మరి పరిపాలన చేసిన ప్రభుత్వాలు ఏవైనా సరే యస్‌సి, యస్టీ లకు ఎంత కేటాయించాం ? ఇది ఖర్చు అయిందా ? లేదా? అని సమీక్ష జరుపుతున్నారా ? వారు ఎంత వరకు డెవలప్ అయ్యారో చూడవలసిన భాద్యత ప్రభుత్వాలకు లేదా? అప్పుడు సక్రమంగా చేయలేదు కాబట్టి ఇప్పుడు నోడలు ఏజెన్సీని పెట్టవలసిన పరిస్థితి వచ్చింది. ఇప్పుడు గౌరవనీయులైన ఇద్దరు మంత్రులు చెప్పినట్లు జరిగివుంటే ఇంత మంది అసెంబ్లీలో మాట్లాడవలసిన పని లేదు. జూనియర్ కాలేజీ ఇచ్చామని రెడ్యానాయక్ గారు చెప్పారు . మంచిదే. అందుకు వారికి ధన్యవాదాలు, డిగ్రీ కాలేజీ ఇచ్చారు కాని దానిని ఇంకా ఓపెన్ చేయలేదు. ఆస్పత్రి ఇచ్చారు కాని అక్కడ డాక్టరు లేరు. నా constituency లో main head-quarters లోనే గైనకాలజిస్టు లేరు. 3,4 ఆస్పత్రులకు కలిపి ఒకే ఒక డాక్టరు. మంచినీటి సమస్య ఉందని చెప్పారు. కోట్లుకు కోట్లు కేటాయిస్తున్నట్లు నాకు ఉత్తుత్తి జీవో ఇచ్చారు. ఉదాహరణకు నాచవరం మండలంలో సరూర్ పంచాయతీకి 2 కోట రూపాయలకు పైబడి ఇచ్చారు. రెండున్నర సంవత్సరాలు దాటిపోతున్నా ఒక్క పైసా కూడా మంచి నీటికి ఖర్చు పెట్ట లేదు. ఈ విషయం మంత్రి గారి దృ ష్టికి కూడా అడ్వయిజరీ కమిటీ లో తీసుకువచ్చాను.

ఉ.11.40

ఒకటిన్నర సంవత్సరం దాటిపోతుంది మంచి నీళ్లకు డబ్బు ఖర్చు పెట్టలేదు, కాగితాల మీద వుంది. కరెంటు విషయం లోపల గ్రామాల్లో చేశామని అంటున్నారు, రోడ్డు మీదకు రావాలి ప్రక్కనుంచే కరెంటు పోతుంది. ప్రక్క గ్రామాలకు కరెంటు లేదు. మంచినీరు డైరక్టుగా గడ్డ నీరు త్రాగుతున్నారు చచ్చిపోతున్నారు. ఏజన్సీలో మారు మూల ప్రాంతాలలో డెత్‌లు తగ్గాయి నిజంగా కాని మైదాన ప్రాంతాలలో మలేరియాతో చచ్చిపోతున్నారు. డబ్బు ఖర్చు పెట్టుకొని ఇవి అన్ని చేసుకుంటే ఎందుకుఈ సమస్య వస్తుంది. ఆడపిల్లలు ఇంటిలో, హాస్టల్లో గడ్డకు వెళుతున్నారు. అందువల్ల గతంలోవచ్చిన డబ్బులు ఆ ప్రభుత్వం, ఈ ప్రభుత్వం అని కాదు సక్రమంగా డబ్బులు ఖర్చుపెట్టాలి. ఇందిరాగాంధీ ప్రభుత్వం అంటున్నారు మంచిదే, ఆవిడ ముందే చెప్పింది కదా ఎస్.సి., ఎస్.టి.లు ఏ విధంగా చేస్తే వాళ్లు డెవలప్ అవుతారన్నది. ఆ గైడ్‌లైన్సు పాటించి చేసి వుంటే ఇప్పుడు ఆ సమస్య రాకపోను. అన్ని రాజకీయ పార్టీలు నోడల్ ఏజన్సీ ఏర్పాటు చేయాలని కోరాయి. ఇప్పుడు నోడొల్ ఏజన్సీ ఏర్పాటు చేశారు. ఒక జి.ఒ. వచ్చింది కాని దానికి ప్రాణం లేదు. ఎస్.సి., ఎస్.టి. సంఘాలు అన్ని నిరాహారదీక్షలు, ధర్నాలు చేస్తున్నారు, రకరకాల డిమాండ్సు చేస్తూ వాళ్ల నిరసనలు తెలియచేస్తున్నారు. అన్ని రాజకీయ పార్టీలు వాళ్ల అభిప్రాయలు చెబుతున్నారు. ఇప్పటికన్నా కరక్టుగా వెళ్లాలని అనుకుంటే ఒక నిర్దష్టంగా ఏ ఏ శాఖల్లో ఎంత డబ్బు రావాలి ఆ డబ్బు అంతా కూడా ఒక దగ్గర కూర్చి సొంతగా ప్లాన్‌చేసుకుని సొంతగా నోడల్ ఏజన్సీ ఖర్చు పెట్టే విధంగా డబ్బులు కూడా ల్యాప్సు అయిపోకుండా వచ్చే సంవత్సరం క్యారీఫార్వర్డు అయ్యేటట్లు చేసుకుంటే అన్ని హక్కులు కల్పిస్తే మెయిన్ డిమాండ్సు ఇందులో కలిపి చేసినట్లుయితే మనకు ఇప్పటి నుంచి సక్రమంగా నడవడానికి అవకాశం వుంటుంది. ఎస్.సి., ఎస్.టి.లకు ఇళ్లు ఇవ్వలేదని నేను అనను, ఇస్తున్నారు. ముఖ్యమంత్రిగారి దృష్టికి స్వయంగా జిల్లా రెవ్యూ మీటింగ్‌లో తీసుకొని వెళ్లి చెప్పాము. ఎస్.సి., ఎస్.టి.లలో కూలి పని చేసుకొనే వాళ్లు ఎక్కువ మంది ఉన్నారు, వాళ్లు ఇళ్లు కట్టుకోలేకపోతున్నారు. సిమెంటు, ఇటుక, ఐరన్, కూలి రేటు పెరిగిపోయింది. అందరికి ఒకేసారి ఇళ్లు ఇవ్వడం మ్యాన్ సహాయం లేదు, డబ్బు సహాయం లేదు. ఇందిరమ్మ కాన్‌సెప్టు నెరవేరాలంటే మంచిదే పేద వాళ్లకు ఇళ్లు ఇస్తున్నారు. ఎస్.సి., ఎస్.టి.లకు ఇళ్లు కట్టమని ప్రభుత్వాన్ని కోరుతున్నాము. జి.ఒ. నెం.118 మాడిఫై చేసి దీనికి ప్రాణంపోసి నిజంగా గిరిజనుల, హరిజనులపైన చిత్తశుద్ది వుంటే సక్రమంగా నడవని డిపార్టుమెంట్సు నుంచి ఫండ్సు ఫిలింగ్ చేసి గిరిజన, హరిజనుల కొరకు ఖర్చు పెట్టాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, నాకు సాయంత్రం వర్కింగ్ కమిటి సమావేశం ఢిల్లీ లో వున్నది. I will have to leave this place by the afternoon flight. అసెంబ్లీ నుంచి ఒక 5 నిముషాలలో సభ నుంచి బయలుదేరాలి, రిప్లయి చెప్పకుంటే బాగుండదు. If you allow, ఒక నిముషం ఆయన మాట్లాడితే తరువాత 4 నిముషాలలో నేను ముగిస్తాను.

శ్రీ గుమ్మడి నర్సయ్య(ఎల్లందు): అధ్యక్షా, ఎస్.సి., ఎస్.టి.లకు నోడల్ ఏజన్సీ కావాలని ఉద్దేశ్యం ఏమంటే ఇంతకుముందు ఎస్.సి., ఎస్.టి.లకు మేలు జరగలేదు, న్యాయం జరగలేదు, అభివృద్ధి జరగలేదు.ఇందిరాగాంధీగారు రెండు సబ్ ప్లాన్ తీసుకొచ్చినా ఆ రెండు సబ్‌ప్లాన్‌లు ఫైల్ కావడంవల్ల ఎస్.సి., ఎస్.టి.లకు ఇప్పటి దాకా జరిగినటువంటి అన్యాయం అంతా ఇంతా కాదు. అందుకని నోడల్ ఏజన్సీ కావాలని

సభా అంతా డిమాండ్ చేస్తే ఇవాళ జి.ఒ. తీసుకొచ్చిన దాంట్లో కొన్ని మెన్షన్ చేయాలని అందరు అడుగుతున్నారు. అయితే దాని మీద అవసరం లేదని పద్దతిలో మా గిరిజన మంత్రిగారు మాకు మంచి దోస్తు, ఆయన పరిధిలోనే మా జిల్లాకు సంబంధించి మీకు చెప్పదల్చుకున్నాను. అన్ని జిల్లాలలో గిరిజన ప్రాంతాలలో డిగ్రీ కాలేజిలు పెట్టారు. మా దగ్గర డిగ్రీ కాలేజి వుంది. నేదురుమల్లి జనార్ధనరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు డిగ్రీ కాలేజి ఇచ్చారు. మా డిగ్రీ కాలేజిలో సైన్సు గ్రూపు కావాలని అప్పటి నుంచి ఇప్పటి దాకా అడుగుతున్నాను. ప్రతి బడ్జెటు మీటింగ్‌లో నేను అడుగుతున్నాను. ఈ ప్రభుత్వం వచ్చి 4 సంవత్సరాలు అవుతుంది రెండున్నర సంవత్సరాల నుంచి ఐటిడిఏ మీటింగ్ జరగలేదు. మొన్న మంత్రిగారు వచ్చి ఎందుకు మీటింగ్ జరపలేదు అంటే జిల్లా కలక్టరు, పి.ఒ.గారు సమాధానం చెప్పలేదు. నోడల్ ఏజన్సీకి ఫండ్సు కేటాయించి ఖర్చు చేసే అధికారం, అట్లాగే చీఫ్ ప్లానింగ్ సెక్రటరీ నోడల్ ఏజన్సీలో కమిటిలో మెన్షన్ చేయాలి. గిరిజనులకు న్యాయం జరిగే విధంగా చూడాలి.

డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, అటు ప్రక్కలు అందరు ఇంతకుముందు మంత్రులుగా చేసిన వాళ్లు లేకపోతే మరీ ముఖ్యంగా ప్రతిపక్ష నాయకుడు 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేశారు. వారికి ప్రభుత్వం అంటే ఏమిటో తెలియంది కాదు. ప్రభుత్వం అంటే కేవలం ఒక ముఖ్యమంత్రి కాదు. నా ప్రభుత్వం అవి చెప్పి అనగల్గింది కేవలం గవర్నరుగారే, గవర్నరుగారి దగ్గర ఉన్న క్యాబినెట్ మేము అందరం.. Cabinet includes Chief Minister and all his colleagues in the Cabinet. నేను కూడా ఇది నా ప్రభుత్వం చెప్పి కానిస్ట్యూషనల్‌గా అనడానికి వీలులేదు. పెద్దలు చాలా విషయాలు చాలా చెప్పారు. మరీ ముఖ్యంగా రెడ్యానాయక్‌గారు చెప్పిన జవాబు విషయం కూడా కొంతమంది పెద్దలు చాలాసేపు చెప్పారని ఒక ఫీలింగ్‌లో ఉన్నారు.

(ప్రతిపక్ష బెంచీల నుంచి ఒక సభ్యుడు సోది అన్నారు)

సోది కాదు నిజంగా ఒక రెడ్యాన్యాయక్ కాదు. ప్రతిపక్ష పార్టీలకు సంబంధించిన కొంతమంది శాసన సభ్యులు కూడా పేర్లు నేను చెప్పను. వాళ్లు నాతో అనడం మరి ముఖ్యంగా ఇందిరమ్మలాంటి కార్యక్రమాలు పెట్టి మమ్ములందరిని ఫూల్ చేశారు మీరు అన్నారు. క్లోజ్ కాన్ఫిడెన్సు నాతో ఏదైనా విషయం చెబితే నేను దాని గురించి బయట చెప్పడం మర్యాద కాదు. ప్రతిపక్షపార్టీలకు సంబంధించిన నాయకులు హృదయాంతరాలలోని ఫీలింగ్ చెప్తే. చాలా చక్కని కార్యక్రమాలు జరుగుతున్నాయి. చాలా మంచి కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఇంతకుముందు ఎప్పుడు జరగలేదు. మా పార్టీకి సంబంధించిన చాలా మంది శాసన సభ్యులు మా పార్టీకి సంబంధించిన ఇంకా ఎంపికైన ప్రజాప్రతినిధులు we are really lucky to be in office at this juncture. చాలామంది చెబుతున్నారు, ఎందుకంటే ఇవాళ చెప్పుకోడానికి చాలా ఉన్నాయి, గర్వంగా కూడా చెప్పుకోగల్గుతున్నాము.

ఉ.11.50

ప్రతి కార్యక్రమం కూడా. ఏ విధంగా అభివృద్ధి గురించి ప్రత్యేకమైన ఆలోచన చేసి, చర్యలు తీసుకుంటున్నామో, అందుకు ఏ మాత్రం తక్కువ చేయకుండా సంక్షేమంలో కూడా బాగా ముందుకు పోగలుగుతున్నామని అనిపించుకుంటున్నాము. అధ్యక్షా, షెడ్యూల్డు కులాలకు సంబంధించిన సంక్షేమ చర్యల గురించి సుభాష్‌చంద్ర బోస్ గారు చెప్పారు. షెడ్యూల్డు తెగల గురించిన సంక్షేమ చర్యల గురించి రెడ్యానాయక్

గారు చెప్పారు. ఒక్క విషయం మాత్రం నేను యాడ్ చేయదలచుకున్నాను. ఈ 3 సంవత్సరాలు, అంటే ఈ సంవత్సరం, వచ్చే సంవత్సరం, తర్వాతి సంవత్సరం .. ..

( తెలుగుదేశం పక్షం నుంచి అంతరాయం)

మేమెక్కడికి పోతాం? మేము బ్రతికున్నంత వరకూ మీరు ఆ ఆలోచనే చేయవద్దండీ.

( గౌ. సభ్యులు శ్రీ నాగం జనార్దన రెడ్డి నుంచి అంతరాయం)

అధ్యక్షా, మా ఇద్దరి మంత్రులు చెప్పిన ఒక విషయం మరిచిపోయారు వాళ్లు. ఈ 3 సంవత్సరాలలో ప్రత్యేకంగా రాష్ట్రానికి సంబంధించిన ఆశ్రమ పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలు దాదాపు 740 ఉన్నాయి. ఈ 740 రెసిడెన్షియల్ స్కూల్సు కూడా నవోదయా విద్యాసంస్థల స్టాండర్డుకు తెచ్చి, 6 నుంచి 12 వ తరగతి వరకూ సిబిఎస్‌సి సిలబస్ తేవాలని. ఇంతకు ముందు చాలా మంది పిల్లలు మరీ ముఖ్యంగా షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలకు చెందిన పిల్లలు 10వ తరగతి చదివేక చాలామంది డ్రాపవుట్స్ అవుతున్నారు. మొత్తం భారత దేశంలో ఒక్క ఆంధ్రప్రదేశ్‌లో తప్ప అంతా సిబిఎస్‌సి ఫాలో అవుతున్నారు. సిబిఎస్‌సి ఇంగ్లీష్ మీడియం 6 వ తరగతి నుంచి 12వ తరగతి వరకూ నవోదయ విద్యాలయాలకు అప్‌గ్రేడ్ చేయాలంటే రూ.1700 కోట్లు ఖర్చు అవుతుంది. దానిలో ఈ సంవత్సరం రూ.400 కోట్లు ఖర్చు చేస్తున్నాము. వచ్చే 2 సంవత్సరాలలో రూ.1300 కోట్లు ఖర్చు చేసి, గిరిజన ఆశ్రమ పాఠశాలలు గాని, సంక్షేమ రంగానికి సంబంధించిన ఆశ్రమ పాఠశాలలు గాని, మౌలిక సదుపాయాలు పెంపొందింప జేసి, ఈ అన్ని స్కూల్సు కూడా 7 తరగతులు ఉంటే 6 నుంచి 12వ తరగతి వరకూ ప్రతి తరగతికి 4 సెక్షన్లను పెట్టి, ఒక్కొక్క సెక్షనుకు 40 మంది చొప్పున 160 మంది ఒక్కొక్క తరగతిలో అయితే, దాదాపు 1200 మందిని ఒక్కొక్క స్కూలులో, మినిమం స్ట్రెంగ్త్ పెంచి, షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల పిల్లలకు ఎక్కువగా ప్రయోజనం కలిగేటట్లు, తర్వాత మిగతా వెనుకబడ్డ కులాల వారికి ప్రయోజనం వచ్చేటట్లు ఇవన్నీ కూడా నవోదయా విద్యాలయాల స్థాయిలోకి అప్‌గ్రేడ్ చేసే కార్యక్రమం మొదలు పెట్టాం అధ్యక్షా. ఈ సంవత్సరం రూ.400 కోట్లు ఖర్చు పెడుతున్నాం.

దేవేందర్‌గౌడ్ గారు మాట్లాడుతూ, జీవో బాగానే ఉంది గానీ, ఏదో ఒక విధంగా గత అనుభవాల దృష్ట్యా, అంటే వాళ్లు అధికారంలో ఉన్నపుడు గాని, ఇప్పుడు గాని, ఎక్కడైనా డబ్బు తక్కువ వచ్చినపుడు ఫైనాన్సు డిపార్టుమెంటు సంక్షేమానికి కొంత కోత పెడుతున్నారు కాబట్టి అలా జరగకుండా అది వచ్చే సంవత్సరానికి అది క్యారీ ఫార్వర్డు అయ్యేట్లు ఏర్పాటు చేయమని కోరుతున్నారు. మా ఎక్స్‌పీరియెన్సు గడచిన 3 సంవత్సరాలలో షెడ్యూల్డు కులాలకు సంబంధించిన ఖర్చు అనుకున్న దానికంటే కొంచెం తక్కువ ఉంది. షెడ్యూల్డు తెగల వారి ఖర్చు అనుకున్న దానికంటే ఎక్కువగా ఉంది. మా ఎక్స్‌పీరియెన్సులో బడ్జెట్ ఎలొకేషన్ వేరు, బడ్జెట్ ఎక్స్‌పెండిచర్ వేరు. ప్లాను బడ్జెట్ ఎలొకేషన్ వేరు. Even, పోయిన సంవత్సరం కూడా ప్లాను బడ్జెట్ ఎలొకేషన్ I think about Rs.20,000 odd crores and actual expenditure was Rs. 18,000 crores. మీరు అనవచ్చు, 90 శాతం మాత్రమే ఎందుకు ప్లాను బడ్జెటులో ఖర్చు పెట్టగలిగారని. మా అలోచనా విధానాలన్నీ, We are aiming high. ఎప్పుడూ వందకు వంద రావాలని ప్రయత్నం చేస్తే, 80 శాతమో 90 శాతమో వస్తాయని. కొందరు 35 శాతం వస్తే చాలనుకుంటే, కొందరు 34 శాతం, కొందరు 36 శాతం వస్తే సంతోష పడే వాళ్లు ఉంటారు. కాని our philosophy is little different. వీలైనంత వరకూ we are aiming high. అందుకని పోయిన సంవత్సరం రూ.20 వేల కోట్ల ప్లాను బడ్జెటులో రూ.18 వేల కోట్లకు పైగా ఖర్చు చేయగలిగాం. ఆ విధంగా లెక్క తీసుకుంటే, ప్లాను బడ్జెటు స్పెంట్‌లో షెడ్యూల్డు కులాలకు

సంబంధించిన ఖర్చు కొంచెం తక్కువ అయింది. షెడ్యూల్డు తెగల ఖర్చు కొంచెం పెరిగింది. ఇబ్బంది లేకుండా రెగ్యులర్‌గా మానిటర్ చేసే ప్రయత్నం ఏర్పాటు చేస్తున్నాం కాబట్టి, అల్టిమేట్‌గా సమస్యలు ఎక్కడొస్తాయంటే, ఫైనాన్సులో ఏ కొంచెం వేలు పెట్టినప్పటికీ ఓవర్ డ్రాఫ్టులు అంటారు. లేకపోతే వేస్ అండ్ మీన్స్ ప్రాబ్లెమ్సు వస్తాయని అంటారు. అటువంటి సమస్యలు ఉంటాయి కాబట్టి ఫైనాన్సు డిపార్టుమెంటు వారిని క్లోజ్‌గా మానిటర్ చేయమని చెప్పి, షెడ్యూల్డు కులాలు, షెడ్యూలు తెగలకు సంబంధించిన సబ్ ప్లాన్ ఖర్చులు ఏ కొంచెం తగ్గని విధంగా ఏర్పాటు చేస్తున్నాం. నోరు లేని వాళ్లు కాబట్టి వారికి సంబంధించిన బడ్జెట్‌ను కట్ చేసే సమస్య లేనే లేదు. మా డిక్షనరీలోనే లేదు.

On the other hand, మీరు గమనించి ఉండాలి. స్కాలర్‌షిప్పుల విషయంలో గాని, కాంట్రాక్టు ఎంప్లాయిమెంటు విషయంలో గాని, even పెన్షన్సు విషయంలో కూడా, ఇంతకు ముందు పెన్షన్సు ఎలా వచ్చాయి, ఇప్పుడు ఎలా వస్తున్నాయి? రూ.200 ప్రతి నెల సక్రమంగా 1వ తేదీన డిస్‌బర్స్‌మెంటు జరుగుతోందా లేదా? ఆ విధంగా ప్రతీదీ. నోరు లేని వాళ్లకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు రెగ్యులర్‌గా ఏ విధంగా ఇస్తున్నామో ఆ విధంగా ఇటువంటి బడ్జెటును రెగ్యులర్‌గా రిలీజ్ చేస్తున్నాము. Because we know the difficulties. వారికి సంబంధించిన ఇబ్బందులు మాకు తెలుసు కాబట్టి. దయచేసి సభ్యులందరికీ నేను మనవి చేస్తున్నాను. ఇందులో ఏ మాత్రం తేడాలుండవు. షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలకు కేటాయించిన ప్రతి ఖర్చూ పూర్తిగా ఖర్చు చేసే ఏర్పాటు చేస్తాం. మీరు చెప్పిన సజెషన్సు అన్నీ కూడా తీసుకుంటాం. మీ సజెషన్సు ఫైనాన్షియల్ ఇంప్లికేషన్సు కూడా తీసుకుని, ఫైనాన్సు డిపార్టుమెంటు ఆలోచనలు కూడా తీసుకుని, ఏవేవైతే ఇంప్లిమెంటు చేయగలుగుతామో అన్నీ చేస్తాము. అల్టిమేట్‌గా I very solemnly assure this House that we will be definitely spending money much more than what is being supposed to be spent for Scheduled Castes and Scheduled Tribes. Thank you very much.

MR.SPEAKER: Now, the issue is closed. No more on this. నేను స్పష్టంగా చెప్పాను. The issue is closed. Now let us take up the issue of Minimum Support Price.

(INTERRUPTIONS)

The issue is closed. Now only on MSP. One minute. Here is an announcement.

## ప్రకటన

## (19వ తేదీ సాయంత్రం చర్చకు తీసుకొను బిల్లులకు సంబంధించిన ఎమెండ్‌మెంట్స్ ఇచ్చు గడువు గురించి)

"I am to announce to the House that the following Bills will be taken up by the Assembly in the evening sitting on Monday, the 19th November, 2007 and the amendments to the Bills will be received upto 5.00 p.m. on 17th November, 2007.

1. The Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2007 (L.A. Bill No.7 of 2007)
2. The Land Acquisition (Andhra Pradesh Amendment) Bill, 2007 (L.A.Bill No.29 of 2007)

3. The Andhra Pradesh Government Medical and Dental Institutions (Conversion into Semi- Autonomous) Bill, 2007 (L.A.Bill No.30 of 2007)
4. The Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Third Amendment) Bill, 2007 (L.A.Bill No.31 of 2007)
5. The Andhra Pradesh Private Educational Institutions Maintenance Grant (Regulation) (Amendment) Bill, 2007 (L.A.Bill No.32 of 2007).

All these Bills from 1-5 will be taken up on Monday, the 19th November, 2007 and the amendments will be received upto 5.00 p.m. on 17th November, 2007.
మ. 12.00

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ ః ముఖ్యమంత్రి గారు మొదట మాట్లాడారు, మీరు మాట్లాడారు, మంత్రులు మాట్లాడారు, మీరు మళ్లీ మాట్లాడారు......

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

శ్రీ కె. అచ్చన్నాయుడు (హరిశ్చంద్రాపురం)ః ఇది ఏమి న్యాయం సార్?

MR.SPEAKER: Now what is that you want? If you want to register your protest, you can. Who is registering the protest from your party?

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు (కుప్పం)ః అధ్యక్షా, ఈ హౌస్‌లో జరిగే ప్రొసీజర్ పట్ల కూడా మా ఆవేదన వెలిబుచ్చాలి. నిన్న కూడా ఇదే హౌస్‌లో మేమందరమూ వున్నాము. మీరు ఛైర్‌లో లేరు, డిప్యూటీ స్పీకరు గారు వున్నారు. ముఖ్యమంత్రి గారు అర్థాంతరంగా లేచి వెళ్లి పోయారు 1.30 గం. అవుతూనే. ఇది ఒక బాధ్యతా రాహిత్యం తప్పితే మరొకటి కాదు. మాకు ఏదో పని లేనట్లు, వారి ఒక్కరికే పని వున్నట్లు. ఇది మంచి పద్ధతి కాదు. ఈ రోజు కూడా ముఖ్యమంత్రిగారు వచ్చినప్పుడు.....

( అంతరాయం )

మేము కూడా ముఖ్యమంత్రిగా పనిచేశాము అధ్యక్షా, వారొక్కళ్లే కాదు.

( అంతరాయం )

ఆయన జీవితాంతం వుంటాడని అనుకుంటున్నాడు, ఇలాంటివి మాట్లాడడం కరెక్ట్ కాదు. ఈ రోజున ముఖ్యమంత్రి గారిది బాధ్యతారాహిత్యం అధ్యక్షా. యస్‌సి., యస్‌టి,ల విషయంలో ఆయన చేసింది చెబితే, వినడానికి మేము ఇక్కడ కూర్చోవాలా? లేకపోతే దానికి ఒక ప్రొసీజర్ వుందా? కనీసం క్లారిఫికేషన్ కూడా ఇవ్వకుండా మీరు కూడా అట్లా చేయడం కరెక్ట్ కాదు.

MR.SPEAKER: Let me clarify this issue. When the Hon'ble Floor Leaders have raised this matter, the Chief Minister has made an announcement.

(INTERRUPTIONS)

When I am speaking, kindly bear with me for a minute. I am just clarifying as to what the Hon'ble Leader of the Opposition wanted. మీరు ఒక్క నిమిషం కూర్చోండి. Members of all political parties. It will be the final reply and the Chief Minister had to go, then the issue has to be closed.. దాని పైన బిఏసి లో హానరబుల్ ఫ్లోర్ లీడర్స్ ఆ రోజు చెప్పారు. స్టేట్‌మెంట్ కూడా

అవసరం లేదు. Announcement by the Chief Minister is sufficient అన్నారు. దానిపైన బిఏసి.లో ఏ విధంగా డిసైడ్ చేశారు. Definitely yes. దాని పైన గౌరవ సభ్యులు అందరూ మీ,మీ అభిప్రాయాలు చెప్పారు. Yes please register your protest. We will close the issue. Yes Chandrababu Naidu Garu, ఏ విధంగా అయితే జరిగిందో, ఈ అంశం ఈ సభ ముందుకు ఎందుకు వచ్చింది, ఏ పద్ధతిలో వచ్చింది అనే విషయాలు చెబుతున్నాను. దాని పైన అనౌన్స్‌మెంట్ చేస్తే సరిపోతుందని చెప్పారు. తరువాత ఇది ఒక చర్చ క్రింద మారిపోయింది. మినిష్టర్స్ మాట్లాడారు. తరువాత మీరు మళ్లీ క్లారిఫికేషన్స్‌కు తీసుకున్నారు. ఆల్ పొలిటికల్ పార్టీలు మీ,మీ అభిప్రాయాలు చెప్పారు. వారు స్టార్ట్ అయ్యేటప్పుడే చెప్పారు he had to go. మనం బిఏసిలో డిసైడ్ చేసిన దాని పైన రెండు గంటలు చర్చ పెడతామని ఒక నిర్ణయం తీసుకుంటే definitely, yes. కాని మనం ఏ విధంగా నిర్ణయం తీసుకున్నాము, ఎక్కడికి వచ్చామనేది మీరు ఒకసారి ఆలోచించుకోండి. Yes, please register your protest, we will close the issue. Yes, Chandrababu Naidu garu,.............

( అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం )

SRI N.RAGHUVEERA REDDY: With all due respects to the Opposition Leader, దయచేసి మీరు కూడా గమనిస్తూ వున్నారు. రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఈ హౌస్‌లో స్పెండ్ చేసినంత సమయం మీరు చేశారా? లేకపోతే ఇంతకుముందు ఎవరైనా చేశారా? మీరు కూర్చోలేదని తప్పు పట్టడం కాదు గానీ దయచేసి ఇరవై సంవత్సరాల అనుభవంలో అతనంత స్పెండ్ చేసిన వాళ్లు, హౌస్‌లో కూర్చుంటున్నటువంటి వాళ్లు గతంలో ఎవరూ లేరు. బిఏసిలో అన్ని పార్టీల ప్రతినిధులూ కూడా తీసుకున్న నిర్ణయం నెం.1. నెం.2 ఏమిటంటే ముఖ్యమంత్రి గారు మీతో పర్మిషన్ తీసుకొని సిడబ్ల్యుసి మీటింగ్‌కి వెళ్లవలసి వుంది అని చెప్పి వెళ్లడం జరిగింది. దానిని ఏదో మళ్లీ పబ్లిక్ consumption కోసం Leader of Opposition గారు ఈ విధంగా మాట్లాడడం ఏ మాత్రం వాంఛనీయం కాదు సర్.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, రన్నింగ్ కామెంటరీ ఏమిటండీ ఈ హౌస్‌లో. సభ్యత నేర్చుకుంటే మంచిదండీ వాళ్లు. సభ్యత కూడా తెలియదు వాళ్లకు. మొట్టమొదటిసారి యస్‌సి., యస్‌టి.,లకు సంబంధించిన నోడల్ ఏజెన్సీకి సంబంధించి ఈ ప్రభుత్వం ఏవైతే జీవోలను ఇస్యూ చేశారో, వాటికి సంబంధించి చర్చ చేస్తూ వుంటే జీవోలు ఇస్యూ చేయడం, ఆ జీవోలు సరిగా చేయకపోవడం దాని పైన యస్‌సి, యస్‌టి సంఘాలు, ఆర్గనైజేషన్స్ అన్నీ పెద్దయెత్తున ఆందోళన చేస్తే లాఠీ ఛార్జ్ చేయడం, అవన్నీ కూడా ఈ హౌసలో చర్చకు తీసుకువస్తే .......

( లాఠీ ఛార్జ్ జరగలేదని పేపర్లో కూడా వచ్చిందని అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : హోం మినిష్టరు గారి స్టేట్‌మెంట్ వుంది లాఠీ ఛార్జ్ జరగలేదని.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు : దాని పైన యాక్షన్ తీసుకోండి.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ : లాఠీ ఛార్జ్ జరగలేదనేది హోం మినిష్టరు గారు స్పష్టంగా స్టేట్‌మెంట్ ఇచ్చారు.

మిస్టర్ స్పీకర్ ః మీరు కూర్చోండి. మీ నిరశన తెలపండి. ఎవరైనా తరువాత మీ నిరశన తెలపండి. రామయ్య గారూ, సుదీర్ఘంగా నిన్న, ఈ రోజు చర్చ జరిగింది. ప్రభుత్వం వారి స్టాండ్ చెప్పారు. ఇప్పుడు వారి నిరశన తెలుపుతున్నారు. ఇప్పుడు ఒక్కొక్క పార్టీ వాళ్లు మీ,మీ నిరశన తెలపండి. మీరు ప్రభుత్వం ఇచ్చిన ఏ అంశం పైన సంతృప్తి పొందలేదో, ఆ అంశాన్ని మీరు నిరశనలో తెలపండి. ఇక్కడ నా దగ్గరకు వస్తే మీరు చెప్పే దానికి నాకు అర్థం కాదు. మీ ఆవేదన ఏముందో, మీ నిరశన ఏముందనేది మీకు అవకాశం వస్తుంది. మీరు మైకులో చెప్పండి. మీ స్థానాలకు వెళ్లి మీ నిరశన తెలపండి. మీ అభిప్రాయం ఏముందో, దాని పైన మీ నిర్ణయం ఏమిటో మీరు నిరశన తెలిపే సమయంలో తెలపండి.

( జీవోను సవరించాలని నినాదాలు చేస్తూ తెలంగాణా రాష్ట్ర సమితి శాసన సభ్యులు సభకు అంతరాయం కలుగజేయసాగారు )

మిస్టర్ స్పీకర్ ః ఇటు వైపు, అటు వైపు నిన్న, ఈ రోజు సుదీర్ఘంగా చర్చ జరిగింది. చర్చ జరిగిన తరువాత ప్రభుత్వ సమాధానానికి మీరు శాటిస్‌ఫై కాకుంటే, సంతృప్తి పొందకుంటే మీ నిరశన తెలపండి. ఈ విధంగా సభను ఆపడంతో ఏమి లాభం వుంటుంది దీనితో. ఇప్పుడు మీ ఆవేదన ఏమి వుందో మీరు తెలపండి. మీరు మాట్లాడుతూ మీరు తెలపండి. మీ నిరశన ఏముందో మీరు తెలపండి. ఒక్క నిమిషం వినండి దీని పైన. గఫూర్ సాబ్, can you bear with me? ఇప్పుడు దయచేసి ఒక్క నిమిషం వినండి నర్సింహారెడ్డి గారూ. I have a suggestion. నా సలహా ఒకటి వుంది. నిన్న, ఈ రోజు చర్చ జరిగింది. చర్చ జరిగిన తరువాత మీరు ఇచ్చిన డిమాండ్స్‌ను గవర్నమెంట్ ఎంతవరకు అంగీకరించ లేదు అనేది వారు తెలిపారు, వినండి. Let me complete. ఇప్పుడు మీరు సంతృప్తిగా లేరు. కావున ఇప్పుడు మీకు రెండు విధాలా అవకాశం వుంది. ఇప్పుడు పరిష్కారం కావాలా, వద్దా? దానికి రెండు మార్గాలు వున్నాయి. ఒకటి మీరు మీ డిమాండ్స్‌లో మీ నిరశన తెలపండి, మీరు వినండి సార్. రెండవది ముఖ్యమైన విషయం రాజయ్య గారూ, ఒకటి గమనించాలి. ఒక్క నిమిషం అల్లరి చేయకుంటే నేను చెప్పవచ్చు అది. ముఖ్యమైన విషయం ఏమంటే మీ అందరికీ తెలుసు. ప్రభుత్వానికి సంబంధం లేకుండా ఈ రాష్ట్ర శాసన సభకు యస్‌సి, యస్‌టి కమిటీలు వున్నాయి. వాటిలో మీరందరూ గౌరవసభ్యులు. ఆ ఫోరంను కూడా దయచేసి మీరు ఉపయోగించండి. ఆ కమిటీని కూడా మీరు ఉపయోగించి మానిటర్ చేసే దానికి మీకు అవకాశం వుంది, ఆ స్కోప్ వుంది. ఇప్పుడు మీరు ఆ కమిటీలను ఉపయోగించండి. గవర్నమెంట్ ఇచ్చిన రిప్లయ్‌పై మీరు సంతృప్తి లేకుంటే మీ మీ నిరశన తెలపండి. రెండవ ఐటెం ఎంఎస్‌పి పై వుంది.

మ. /12.10

MR. SPEAKER : మీరు గవర్నమెంటు ఇచ్చిన సమాధానంపై సంతృప్తి లేకపోతే మీరు మీ నిరసన తెలియజేయండి. I will go back to MSP. You are not being serious on the matter.

(INTERRUPTIONS)

This is wrong I am telling you.

(INTERRUPTIONS)

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : అధ్యక్షా, నా అప్పీల్ ఏమంటే గౌరవ సభ్యులకు ఈ నోడల్ ఏజెన్సీ మీద ముఖ్యమంత్రి గారు చెప్పవలసింది, మంత్రులు చెప్పవలసిందీ, వారు ప్రభుత్వం ముందు తీసుకు రావడం జరిగింది సార్. ముఖ్యమంత్రి గారు కూడా చాలా అష్యూరెన్సు ఇచ్చారు. Solemnly I assure అన్నారు. ఇక అంతకు మించింది ఏమి ఉంటుంది. రాష్ట్రాధినేత ఒక మాట చెప్పారంటే, దాని మీద నమ్మకం ఉంచాలి . లోపల బిఎసిలోనే ముఖ్యమంత్రి గారు మాట్లాడిన తర్వాత ఈ ఇష్యూ క్లోజ్ అవుతుందనే విషయాన్ని అందరూ ఒప్పుకుని వచ్చారు. మేము నిరశన తెలియజేయడానికి కూడా ఈ రోజు అపోజిషన్ వారికి అవకాశం ఇచ్చాము. దానిని డైవర్ట్ చేయడానికి ప్రయత్నం చేయవద్దు. లాఠీ చార్జ్ జరగ లేదని చెప్పారు సార్. లాఠీ చార్జ్ జరగలేదంటే దాని మీద ఎవరైనా వివరణ కోరతారా అని మీరు అడిగితే ఏమీ లేదని వారు అన్నారు సార్. దాని గురించి మేం ఎవరం వివరణ అడగం అని కూడా అన్నారు సార్. కానీ మళ్లీ ఇక్కడ దానిని ఆపాదించడం , ఆ విధంగా మాట్లాడటం సరైంది కాదు. నా రిక్వెస్టు, పార్లమెంటరీ సాంప్రదాయం ఉంటుంది. దానికి ఒక logical conclusion ఉంటుంది. చర్చలు అయిపోయినాయి. దాని మీద మీరు సంతృప్తి చెందక పోతే దయచేసి నిరశన తెలియజేయండి. ఈ రోజు అష్యూరెన్సు కూడా ఇచ్చారు. అందరూ కూడా మీ దగ్గర కూడా ఇచ్చారు. మీరు కూడా అనౌన్సు చేశారు. ఇది 8 వ రోజు. 8 వ రోజు కూడా ఈ ఎమ్ఎస్‌పి మీద చర్చ పూర్తి చేసుకోక పోతే ఎలా? కేంద్ర ప్రభుత్వం కూడా ప్రకటన చేసింది. దీనిని గురించి సభ ఏమి చేయాలి? ప్రభుత్వం ఏమి చేయాలి, మన తక్షణ కర్తవ్యం ఏమిటి అనే నిర్ధారించుకోవాలి. రెండు చేతులూ జోడించి నేను అందరినీ అడుగుతున్నాను. దయచేసి మీరు దీనిని క్లోజ్ చేసి , నిరశన తెలియజేసి ఎమ్ఎస్‌పి మీద చర్చకు అవకాశం ఇవ్వాలని మీ ద్వారా అందరినీ కోరుతున్నాను సార్.

MR.SPEAKER : What is your appeal Owaisi sahab?

SRI AKBARUDDIN OWAISI (CHANDRAYANGUTTA): Speaker Sir, through you I would like to request the agitating Members to please come back to their seats. Let the business run. All these political parties are not serious towards the issues of minorities and muslims. You are kind enough and the Government was also kind enough to say that they will allow the minority welfare discussion. But, if the Assembly goes on like this, when will my issue come for discussion? Sir, through you I request all the Members to please come back to their seats. Sir, we had a very big discussion on it. It was not listed in short discussion, .but still we have a discussion. In fact, it was a long discussion. Two ministers gave reply, Hon'ble C.M. gave reply.. Two times clarification was given. Then again continuing with the samething……… what is this Sir? What has to be put across had been put across. Let the people be judges now. Who is right and wrong they will decide, who is sincere towards the SCs and STs the Government will decide. What is this agitating here Sir……..

MR. SPEAKER : I am appealing to the Members please go back to your seats. Please go back to your seats. I am appealing to the Members please go back to your seats. Please go back to your seats. Please go back to your seats.

(INTERRUPTIONS)

When you have your Members here how can you make an appeal from there Vijayarama Rao garu. It is only an appeal Please go back to your seats. Now I am appealing for the last time దయ చేసి మీ మీ సీట్ల లోకి వెళ్లి కూర్చుని, ఈ అంశంపై మీకు సంతృప్తి కలుగకపోతే , మీ అభ్యంతరాలను తెలియజేయండి. నిరశన తెలియజేయండి. ఆ తర్వాత ఎమ్ఎస్‌పి పై ప్రభుత్వం చర్చ తీసుకుంటుంది. తర్వాత మీ క్లారిఫికేషన్సు ఉంటాయి. Now kindly go back to your seats. My last and final appeal, please go back to your seats.

(INTERRUPTIONS)

The House is adjourned to meet again at 8.30 AM on Monday, the 19th November, 2007.

(Then the House adjourned at 12.17 pm to meet again at 8.30 AM on Monday, the 19th November, 2007)